తెలంగాణ పేపర్

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ సంపుటి: 13 సంచిక : 279 | సంపాదకులు : నస్రీన్ ఖాన్ | మంగళవారం, సెప్టెంబర్ 01, 2026 | పేజీలు : 8 వెల : రూ. 2/-

బీజేపీ కార్యాలయం ముట్టడి

హైదరాబాద్, ఆగస్టు 31: నగరంలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడించేందుకు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు యత్నించడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను అవమానించారని ఆరోపిస్తూ యూత్ కాంగ్రెస్ నేతలు తమ ఆందోళనలో భాగంగా ఒక్కసారిగా బీజేపీ ఆఫీసు ముట్టడికి యత్నించారు. నిరసనలో భాగంగా కార్యకర్తలు కాంగ్రెస్ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ బీజేపీ ఆఫీస్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు.కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ ఆందోళనకారులు డిమాండ్ చేశారు. నిరసన తెలుపుతూ అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేసే ప్రయత్నం చేశారు. ఆపై బీజేపీ కార్యాలయంలోకి చొచ్చుకెళ్లేందుకు కాంగ్రెస్ శ్రేణులు యత్నించగా, అప్రమత్తమైన పోలీసులు వారిని వెంటనే అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం మొదలై, తోపులాట జరగడంతో అక్కడ కొద్దిసేపు హైటెన్షన్ వాతావరణం ఏర్పడింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు కొందరు ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు.

కేబినెట్ లోకి మహేష్ గౌడ్...



హైదరాబాద్, ఆగస్టు 31, (న్యూస్ పల్స్): మంత్రి కొండా సురేఖకు సంబంధించిన అంశంపై ఏఐసీసీ పెద్దలతో చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 3న ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశంలో ప్రధానంగా సురేఖను క్యాబినెట్ నుంచి తొలగించడం, మంత్రివర్గంలో విస్తృత మార్పులు చేయడం కోసం కావచ్చని కాంగ్రెస్ వర్గాల్లో ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే క్రమశిక్షణా కమిటీ నివేదిక.. ఏఐసీసీకి అందడంతో సెప్టెంబరు 3న జరిగే సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకుంటారనే ప్రచారం కూడా జరుగుతోంది. అలాగే, టీపీసీసీ చీఫ్‌కు మంత్రి పదవి ఇస్తారనే ఊహాగానాలు జోరందుకున్నాయి.తెలంగాణ అధికార కాంగ్రెస్ పార్టీలో రాజకీయం మరింత వేడిక్కింది. ఓవైపు మంత్రి కొండా సురేఖ వ్యవహారం అధిష్ఠానం వద్దకు చేరడం, అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో క్యాబినెట్ విస్తరణ అంశం మరోసారి తెరపైకి వచ్చింది. ఈ పరిణామాల నేపథ్యంలో సెప్టెంబర్ 3న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఢిల్లీ వెళ్లనున్నారని.. అధిష్ఠాం నుంచి వారికి పిలుపు వచ్చినట్టు కాంగ్రెస్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. విదేశీ పర్యటనలో ఉన్న ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జి కేసీ వేణుగోపాల్ సెప్టెంబర్ 1న ఢిల్లీకి తిరిగి రానున్నారని, అనంతరం తెలంగాణ వ్యవహారాలపై దృష్టి సారించనున్నారని సమాచారం.

ఢిల్లీలో సెప్టెంబర్ 3న జరగనున్న చర్చల్లో కొండా సురేఖ వ్యవహారంతోపాటు క్యాబినెట్ పునర్‌వ్యవస్థీకరణపై కూడా కీలక నిర్ణయం తీసుకుంటారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మంత్రి కొండా సురేఖ వివాదానికి సంబంధించి ఇప్పటికే క్రమశిక్షణ కమిటీ నివేదిక ఏఐసీసీకి చేరింది. దీనిపై హైకమాండ్ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. కానీ, సీఎం, డిప్యూటీ సీఎం, పీసీసీ అధ్యక్షులను ఢిల్లీకి రప్పించడం సురేఖపై చర్యలు తీసుకోవడానికేనా? లేక మొత్తంగా క్యాబినెట్‌లో మార్పులు, చేర్పులు, పార్టీ వ్యవహారాలపై సమగ్ర చర్చ కోసమా? అన్న చర్చ జరుగుతోంది.ఒకవేళ మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తప్పిస్తే ఆ స్థానాన్ని ఎవరితో భర్తీ చేయాలన్నది కూడా చర్చకు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. పునర్‌వ్యవస్థీకరణలో భాగంగా టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్‌ను క్యాబినెట్‌లోకి తీసుకోవాలన్న ప్రతిపాదనలు ముందు నుంచే ఉన్నాయి. కానీ, ఆయనకు మంత్రి పదవి ఇస్తే.. పీసీసీ అధ్యక్షుడిగా ఎవరికి అవకాశం ఇస్తారే అనే చర్చ కూడా పార్టీ వర్గాల్లో జరుగుతోంది. పీసీసీ అధ్యక్ష పదవి ఎస్టీ, బీసీల్లో ఒకరికి దక్కవచ్చని.. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్‌ల పేర్లు పరిశీలనలో ఉన్నాయని తెలుస్తోంది. అంతేకాదు, ఇంకో మంత్రికి కూడా ఉద్వాసన ఉంటుందని, ఆ స్థానంలో మరొకరిని తీసుకుంటారనే ప్రచారం కూడా ఉంది. ఇదే సమయంలో శాఖలను కూడా మార్చుతారని సమాచారం.

మాకో పదవి అంటున్న మరింత మంది

ఎన్నికలకు ముందు జూపల్లి కృష్ణారావు.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వంటి వారు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారు. వారికి ఆర్థిక బలం ఉంది కాబట్టి ఎన్నికల్లో గెలిచారు. అలా ఎన్నికల్లో గెలిచిన కొత్తవారు ఈసారి కాంగ్రెస్ పార్టీలో చాలామంది ఉన్నారు. కానీ వారందరినీ పక్కనపెట్టి కృష్ణారావుకు.. శ్రీనివాసరెడ్డికి మంత్రి పదవులు దక్కాయి. శ్రీనివాసరెడ్డి చేతిలో అత్యంత కీలకమైన రెవెన్యూ.. సమాచార పౌర సంబంధాల శాఖ ఉంది. కృష్ణారావు చేతిలో ఎక్సైజ్ శాఖ ఉంది. పార్టీలు మారి

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.. అనిరుద్ రెడ్డి.. అద్దంకి దయాకర్.. ఇంకా కొంతమంది నాయకులు మంత్రి పదవుల కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మంత్రి పదవి కోసం ప్రయత్నాలు చేశారు. అనేక రకాలుగా లాబీయింగ్ చేపట్టారు. చివరికి కాంగ్రెస్ పార్టీ నుంచి బయటికి వచ్చి సొంతంగా పార్టీ పెట్టుకున్నారు. ఇంకా చాలామంది నాయకులు.. పదవుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ప్రయత్నాలలో భాగంగా రేవంత్ నాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీ కోరుకున్నట్టుగానే రేవంత్ రెడ్డి మీద తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. అయితే ఇది ఆ నాయకులకు ఏమాత్రం లాభం చేకూర్చకపోగా.. కాంగ్రెస్ పార్టీ మరింత బలహీనం కావడానికి కారణమవుతోంది. ఒకవేళ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇవ్వడున్న పరిస్థితుల్లో బలహీనమైపోతే.. ఇక జన్మలో తెలంగాణలో అధికారంలోకి వచ్చే అవకాశం లేదు. అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కాకముందే కొంతమంది ఎమ్మెల్యేలు పక్క చూపులు చూడటం ఆందోళన కలిగిస్తోంది. అయితే ఆ ఎమ్మెల్యేలతో రేవంత్ రెడ్డి మాట్లాడకపోవడమే ఇంతటి పరిస్థితికి కారణమైందని విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటికైనా ముంచుకుపోయింది లేదని.. ఎందుకైనా మంచిది రేవంత్ రెడ్డి వాళ్లతో మాట్లాడి.. సమస్యలు పరిష్కరిస్తేనే కాంగ్రెస్ పార్టీ ఈ మునలం నుంచి బయటపడుతుందని విశ్లేషకులు చెబుతున్నారు.

ఇరానే ప్రధానితో మోదీ భేటీ...

యుద్ధం తర్వాత తొలిసారి ముఖాముఖి చర్చలు



న్యూఢిల్లీ, ఆగస్టు 31 : కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) సదస్సు సందర్భంగా ఇరువురు నేతలు ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఫిబ్రవరిలో ఇరాన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత మోదీ, పెజెష్కియాన్ ముఖాముఖిగా సమావేశం కావడం ఇదే తొలిసారి.ఇరువురు నేతలు ఏ అంశాలపై చర్చించారనే విషయం పూర్తిగా వెల్లడికాలేదు. అయితే హర్మూజ్ జలసంధిపై ఇరాన్ విధించిన దిగ్బంధం చర్చల్లో ప్రస్తావనకు వచ్చి ఉండొచ్చని తెలుస్తోంది. కిర్గిజిస్థాన్ పర్యటన తొలి దశలో మోదీతో పెజెష్కియాన్ సమావేశమై చర్చలు జరిపినట్లు భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం తెలిపింది.బిష్కెక్ బయలుదేరే ముందు పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ యుద్ధాన్ని కోరుకోవడం లేదని చెప్పారు. అయితే తమపై జరిగే దాడులకు బలంగా, దృఢంగా స్పందిస్తామని స్పష్టం చేశారు. తమ ప్రాంతంలో అస్థిరత అన్ని దేశాలకు నష్టమేనని అన్నారు. ఆర్థిక, భద్రతా లక్ష్యాల కోసం దేశాల మధ్య సహకారం అవసరమని పేర్కొన్నారు.అర్మేనియా ప్రధాని నికోల్ పషిన్యాన్‌తోనూ మోదీ భేటీ అయ్యారు. రక్షణ, ఆర్థికం, ఔషధాలు, సైన్స్ అండ్ టెక్నాలజీ, సంస్కృతి, విద్య రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత పెంచే అంశాలపై చర్చించారు. పశ్చిమాసియాలో పరిస్థితితో పాటు ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై అభిప్రాయాలు వంచుకున్నారు. అర్మేనియాతో సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు భారత్ సిద్ధంగా ఉందని మోదీ తెలిపారు.తర్వాత రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో మోదీ భేటీ కానున్నారు. కిర్గిజిస్థాన్ అధ్యక్షుడు సదిర్ జపరోవ్ ఆహ్వానం మేరకు ఆరో ప్రపంచ నోమాడ్ గేమ్స్ ప్రారంభోత్సవంలోనూ మోదీ పాల్గొననున్నారు.

శివారులోని గల్లీగల్లీలో రోడ్లు, డ్రైయిన్లు నిర్మిస్తాం

అభివృద్ధిలో కరీంనగర్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం


కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు తెస్తున్నా

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం ఏడేళ్లలో రూ.22 వేల కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడిమేయర్, డిప్యూటీ మేయర్ తో కలిసి 45వ డివిజన్ లో రూ.70 లక్షల యూఐడీఎఫ్ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనకరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శివారు ప్రాంతాల్లో గల్లీగల్లీలోనూ నూతనంగా రోడ్లు, డ్రైయిన్లు నిర్మిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు వస్తున్నందున కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో మోడల్ రోడ్లు, స్కై వాక్, జంక్షన్ల అభివృద్ధి, ఫుట్ ఓవర్ బ్రిడ్జీలు, వాటర్ డ్రెయిన్స్ నిర్మాణం వంటి వాటితోతోపాటు అభివృద్ధిలో కరీంనగర్ ను తెలుగు రాష్ట్రాల్లోనే ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దబోతున్నట్లు పేర్కొన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం గత ఏడేళ్లలో రూ.22 వేల కోట్లకుపైగా నిధులను ఖర్చు చేసినట్లు వివరించారు. ఈరోజు ఉదయం కరీంనగర్ లోని 45వ డివిజన్ మంకమ్మతోట ఎమ్మెల్సీ గోపాల్ రావు బిల్డింగ్ సమీపంలో రూ.70 లక్షల యూఐడీఎఫ్ నిధుల అంచనా వ్యయంతో డ్రెయిన్ పైప్ లైన్, సీసీ రోడ్డు పనులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మున్సిపల్ కమిసనర్ ప్రపుల్ దేశాయ్, స్థానిక కార్పొరేటర్లు, పలువురు బీజేపీ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.

హైదరాబాద్‌ను లూటీ చేస్తున్న రేవంత్ సర్కారు: రామచందర్‌రావు



జీడిమెట్ల, : హైదరాబాద్ మహానగరాన్ని రేవంత్ సర్కారు లూటీ చేస్తోందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ఆరోపించారు. ఆదివారం జీడిమెట్ల పారిశ్రామిక వాడలో భాజపా మేడ్చల్ అర్బన్ జిల్లా పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం, అధ్యక్షుడిగా నియమితులైన గిరివర్ధన్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొస్తున్న 'కోర్ అర్బన్ రీజియన్' (క్యూర్) చట్టాన్ని అమలు చేస్తే కార్పొరేషన్‌ల మేయర్‌లు, కార్పొరేటర్ల వ్యవస్థకు విలువలేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ప్రజలపై పన్నుల భారం మరింత పడుతుందన్నారు. ప్రభుత్వం ప్రజల కోసం పనిచేయాలి కానీ, ఇళ్లను కూల్చుతూ, భూములను వేలం వేస్తూ ప్రజలను భయపెడుతోందని మండిపడ్డారు. గత భారాస ప్రభుత్వం బిల్డర్‌ల వద్ద నుంచి 15 శాతం కమీషన్లు తీసుకుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా 30 శాతానికి పెంచిందని ఆరోపించారు. కార్యక్రమంలో భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీనివాస్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు జయశ్రీ, జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ మల్లారెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కులానికి 'యూనిక్ కోడ్' కేటాయించాలి

ఓబీసీ నేతల డిమాండ్



దిల్లీ, పాలమూరు : జనగణనలో కులగణనను తప్పనిసరి చేస్తూ.. ప్రతి కులానికి ప్రత్యేకంగా 'యూనిక్ కోడ్'ను కేటాయించాలని ఓబీసీ నేతలు డిమాండ్ చేశారు. ఆదివారం దిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఓబీసీ జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ ఇంటెలెక్చువల్ ఫోరం ఛైర్మన్ టి.చిరంజీవులు, ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.కిరణ్‌కుమార్ అధ్యక్షత వహించారు. శాస్త్రీయ పద్ధతిలో జనగణన చేపట్టకపోతే రూ.వేల కోట్ల ప్రజాధనం వృథా అవుతుందని వక్తలు అభిప్రాయపడ్డారు. ప్రతి కులాన్ని నమోదు చేసేలా పారదర్శక విధానంలో లెక్కింపు జరగాలని డిమాండ్ చేశారు. సదస్సులో ఎంపీ విల్సన్, మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, ఏఐసీసీ ఓబీసీ విభాగం ఛైర్మన్ అనిల్ జైహింద్ తదితరులు పాల్గొన్నారు. ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేస్తే ప్రధాన మంత్రి మోదీ చరిత్రలో నిలిచిపోతారని భారాస నేత, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. దేశంలో మెజారిటీ వర్గాలకు ఇప్పటి వరకు న్యాయం జరగలేదన్నారు. రాజకీయంగా విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో అణచివేతకు గురయ్యారన్నారు. జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు ఇవ్వాలని చెప్పిన రాహుల్ గాంధీ, ఇప్పుడు మాత్రం నోరు మెదపడం లేదని విమర్శించారు.

తెలంగాణ పవర్

సంపాదకీయం

మంగళవారం, సెప్టెంబర్ 01, 2026

ఒకే ప్రపంచం - ఒకే మానవత్వం

అమెరికా పర్యటనలో ఉన్న ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. న్యూయార్క్‌లో జరిగిన మల్టీ-ఫెయిత్ డైలాగ్‌లో హిందూ?ముస్లిం సంబంధాలు, హిందుత్వ భావనపై ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. భారత్‌లో ముస్లింలు ఉండకూడదని ఏ హిందువు భావించినా.. అతను హిందువుగా మిగలడంటూ పేర్కొన్నారు.. అమెరికాలోని న్యూయార్క్‌లో గల ప్రతిష్టాత్మక మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో 'అమెరికన్ హిందూస్ ఫర్ ఎంగేజ్‌మెంట్ అండ్ డైలాగ్' ఆధ్వర్యంలో ఆగస్టు 29న విశ్వ ఏకత్వ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సర్సంఘచాలక్ డాక్టర్ మోహన్ భాగవత్ కీలక ప్రసంగం చేశారు.నం అమెరికా గురించి మాట్లాడేటప్పుడు 'బహుళత్వం అనే పదాన్ని ఎక్కువగా వింటాం. కానీ, భారత్ గురించి చర్చించేటప్పుడు 'భిన్నత్వంలో ఏకత్వం' అనే పదం గుర్తుకువస్తుంది. భారత్‌ను ఒక భౌగోళిక ప్రాంతంగా మాత్రమే చూడలేం. ఈ భిన్నత్వం, ఐక్యత రెండూ భారతీయ డిఎన్ఏలోనే భాగమయ్యాయి. ఈ విశ్వంలో ప్రతి దేశానికి ఒక ప్రత్యేకమైన లక్ష్యముంటుంది" అని పేర్కొన్నారు.స్వామి వివేకానంద మాటలను గుర్తుచేస్తూ.. జగత్తుకు ఐక్యతా సందేశాన్ని అందించడం, ఆ సూత్రాన్ని ప్రపంచానికి చాటిచెప్పడమే భారత్ అసలు లక్ష్యమని ఆయన అన్నారు. "మనమంతా ఒక్కటే. వైవిధ్యం అనేది మన ఏకత్వానికి ఒక అలంకారం వంటిది. అందుకే వైవిధ్యాన్ని గౌరవించాలి, అంగీకరించాలి, జరుపుకోవాలి'' అని పిలుపునిచ్చారు.రాక్షస ప్రవృత్తిమా మాట వింటేనే రక్షణ కల్పిస్తాం" అని షరతులు విధించే ధోరణి. సంస్కృతంలో రక్షణను 'రక్ష' అంటారు. తమను లొంగదీసుకునే వారిని మాత్రమే రక్షించేవారు రాక్షసులు.ధర్మం అభిప్రాయాలు, ఉపయోగాలతో సంబంధం లేకుండా అందరినీ మానవులుగా చూస్తూ, సోదరభావంతో మెలగడమే నిజమైన మానవత్వం.అంతర్గతంగా ఉన్న ఏకత్వ భావనే ధర్మమని, అది అందరినీ ఏకం చేస్తుందే తప్ప విడదీయదని మోహన్ భగవత్ అన్నారు.ప్రకృతి మరియు సమాజం పట్ల మన బాధ్యతలను గుర్తుచేస్తూ.. "మనం తినే ఆహారం రైతుల శ్రమ వల్ల, వేసుకునే బట్టలు కార్మికుల కష్టం వల్ల వస్తున్నాయి. సమాజంలో ప్రతి ఒక్కరికీ మనం రుణపడి ఉన్నాం. అందుకే తిరిగి సమాజానికి సేవ చేయడం మన బాధ్యత" అని చెప్పారు. ప్రపంచంలో స్థిరపడిన భారతీయులు తమ కర్మభూమి పట్ల విధేయతతో ఉంటూనే, జన్మభూమి విలువలను పాటించాలని ఆకాంక్షించారు.మోహన్ భాగవత్ ప్రసంగానికి ముందు, ప్రపంచవ్యాప్తంగా 30 దేశాల నుండి విచ్చేసిన 180 మంది మత నాయకులు ఒక ప్రతిజ్ఞను స్వీకరించారు. 'వన్ వరల్డ్ ? వన్ హ్యూమానిటీ' (ఒకే ప్రపంచం ? ఒకే మానవత్వం) పేరిట 5 సూత్రాల కార్యాచరణ ప్రణాళికను ప్రకటించారు. మతం పేరుతో ద్వేషం, హింసను ప్రేరేపించడాన్ని ప్రపంచ మత నాయకులు ముక్తకంఠంతో ఖండించారు. అంతర్జాతీయ సదస్సులో 39 రాష్ట్రాలు, 850 అమెరికన్ నగరాలు, 29 దేశాలకు చెందిన దాదాపు 6,000 మంది ప్రతినిధులు, 250 ఆధ్యాత్మిక-సామాజిక సంస్థలు భాగస్వామ్యమయ్యాయి.భాగవత్ అన్నారుకొంతమంది ముస్లింలు నాతో మాట్లాడుతూ ఆరెస్సెస్ అంటున్న హిందూ దేశం అంటే ఏంటి? ముస్లింలను దేశం నుంచి తరిమేయడమేనా అని అడిగారు. దానికి నేను 'అలా చేయడం హిందూత్వ కాదు. భారత్‌లో ముస్లింలు ఉండకూడదని ఎవరైనా హిందువు భావిస్తే అతను హిందువు కాదని చెప్పాను'' అని ఆయన వివరించారు."మనం యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా అని చెప్పినప్పుడు అందరికీ బహుళత్వం గుర్తుకొస్తుంది. అలాగే భారత్ అని చెప్పినప్పుడు భిన్నత్వంలో ఏకత్వం గుర్తుకొస్తుంది" అని భాగవత్ తన ప్రసంగంలో చెప్పారు.అన్ని మతాలు అంతిమంగా ద్వైవాన్వేషణకే దారితీస్తాయని హిందూ సంప్రదాయం చెబుతోందని భాగవత్ అన్నారు. ఇతరచోట్ల రక్షణ లభించని వివిధ మతాల ప్రజలకు భారతదేశం ఎప్పటి నుంచో ఆశ్రయం కల్పిస్తోందని ఆయన చెప్పారు.అయితే, వర్గాల మధ్య ఉద్రిక్తతలు ఏర్పడటంలో గతం'వారసత్వం' పాత్ర పోషించిందని ఆయన అన్నారు.భిన్నత్వం ఉన్నప్పటికీ అందరిలో ఒక మౌలికమైన ఐక్యత ఉందనే భావనను సమాజానికి తెలియజేయడం ఆర్ఎస్ఎస్ బాధ్యత అని ఆయన అన్నారు."మనం విధానాలను ప్రభావితం చేయాలనుకుంటున్నాం. యుద్ధాలను ఆపాలనుకుంటున్నాం. అందుకే మనం రాజకీయాలను ప్రభావితం చేయాలనుకుంటున్నాం. కానీ మనం రాజకీయాలు చేయలేం. రాజకీయాలు స్వార్థపు ఆటగా మారాయి. 'నేను నాది' ఉన్నచోట పరిష్కారం లేదు. 'మనం మనది' అనుకుంటేనే పరిష్కారం సాధ్యం" అని భాగవత్ చెప్పారు.హరియాణా గగనతలంపై 1996లో సౌదీ ఎయిర్‌లైన్స్ విమానం, కజకిస్తాన్ ఎయిర్‌లైన్స్ విమానం ఢీకొన్న ఘటనను భాగవత్ గుర్తుచేసుకున్నారు. ఆ ప్రమాద స్థలానికి మొదటగా చేరుకున్న వారిలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు కూడా ఉన్నారని, గాయపడిన వారికి వారు సాయం చేశారని చెప్పారు."అతను ముస్లిం అని మేం అనుకోలేదు. మేం రాజకీయాల్లో ఉండిఉంటే, బహుశా ఇది చేయలేకపోయేవాళ్లం" అని ఆయన అన్నారు."తప్పుడు కథనాల వల్ల అపోహలు ఏర్పడతాయి. కానీ మీరు మా మధ్యకు వచ్చి మమ్మల్ని దగ్గరగా చూస్తే, ఈ అపోహలన్నీ ఒక్క రోజులోనే తొలగిపోతాయి" అని భాగవత్ చెప్పారు.ఈ సమావేశానికి నైజీరియాలోని ప్రముఖ క్యాథలిక్ మతగురువు 1994 నుండి 2019 వరకు అబుజా ఆర్చ్‌బిషప్‌గా పనిచేసిన కార్డినల్ జాన్ ఒలోరున్‌ఫెమి ఒనైయెకాన్ కూడా హాజరయ్యారు.గతపు 'వారసత్వం' గురించి ప్రస్తావించిన ఒనైయెకాన్, ఆఫ్రికాలో మతపరమైన సంఘర్షణలకు గల కారణాలలో ఒకటి మతమార్పిడి, ఆధిపత్యం కోసం ఇస్లాం - క్రైస్తవ మతాల మధ్య జరిగిన చారిత్రక పోటీ అని అన్నారు.మనం గత వారసత్వాన్ని మోస్తున్నాము. దానిని వదిలేయాలి" అని ఆయన చెప్పారు.ఆఫ్రికాలో రెండు మతాలు విస్తరిస్తున్నప్పుడు తన కుటుంబంలో కొందరు క్రైస్తవులుగా మరికొందరు ముస్లింలుగా మారారని ఆయన గుర్తు చేశారు."మతమార్పిడి, ఆధిపత్యం కోసం ఇస్లాం, క్రైస్తవ మతాలు ఆఫ్రికాలోకి పోటీగా వచ్చాయి.

- ఎడిటర్

కేబినెట్ లోకి మహేష్ గౌడ్...

హైదరాబాద్, ఆగస్టు 31, (న్యూస్ పల్స్)మంత్రి కొండా సురేఖకు సంబంధించిన అంశంపై ఏఐసీసీ పెద్దలతో చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 3న ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశంలో ప్రధానంగా సురేఖను క్యాబినెట్ నుంచి తొలగించడం, మంత్రివర్గంలో విస్తృత మార్పులు చేయడం కోసం కావచ్చని కాంగ్రెస్ వర్గాల్లో ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే క్రమశిక్షణా కమిటీ నివేదిక.. ఏఐసీసీకి అందడంతో సెప్టెంబరు 3న జరిగే సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకుంటారనే ప్రచారం కూడా జరుగుతోంది. అలాగే, టీపీసీసీ చీఫ్‌కు మంత్రి పదవి ఇస్తారనే ఊహాగానాలు జోరందుకున్నాయి.తెలంగాణ అధికార కాంగ్రెస్ పార్టీలో రాజకీయం మరింత వేడిక్కింది. ఓవైపు మంత్రి కొండా సురేఖ వ్యవహారం అధిష్ఠానం వద్దకు చేరడం, అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో క్యాబినెట్ విస్తరణ అంశం మరోసారి తెరపైకి వచ్చింది. ఈ పరిణామాల నేపథ్యంలో సెప్టెంబర్ 3న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఢిల్లీ వెళ్తున్నారని.. అధిష్టాం నుంచి వారికి పిలుపు వచ్చినట్టు కాంగ్రెస్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. విదేశీ పర్యటనలో ఉన్న ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జి కేసీ వేణుగోపాల్ సెప్టెంబర్ 1న ఢిల్లీకి తిరిగి రానున్నారని, అనంతరం తెలంగాణ వ్యవహారాలపై దృష్టి సారించనున్నారని సమాచారం.ఢిల్లీలో సెప్టెంబర్ 3న జరగనున్న చర్చల్లో కొండా సురేఖ వ్యవహారంతోపాటు క్యాబినెట్ పునర్‌వ్యవస్థీకరణపై కూడా కీలక నిర్ణయం తీసుకుంటారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మంత్రి కొండా సురేఖ వివాదానికి సంబంధించి ఇప్పటికే క్రమశిక్షణ కమిటీ నివేదిక ఏఐసీసీకి చేరింది. దీనిపై హైకమాండ్ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. కానీ, సీఎం, డిప్యూటీ సీఎం, పీసీసీ అధ్యక్షులను ఢిల్లీకి రప్పించడం సురేఖపై చర్యలు తీసుకోవడానికేనా? లేక మొత్తంగా క్యాబినెట్‌లో మార్పులు, చేర్పులు, పార్టీ వ్యవహారాలపై సమగ్ర చర్చ కోసమా? అన్న చర్చ జరుగుతోంది.ఒకవేళ మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తప్పిస్తే ఆ స్థానాన్ని ఎవరితో భర్తీ చేయాలన్నది కూడా చర్చకు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. పునర్‌వ్యవస్థీకరణలో భాగంగా టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్‌ను క్యాబినెట్‌లోకి తీసుకోవాలన్న ప్రతిపాదనలు ముందు నుంచే ఉన్నాయి. కానీ, ఆయనకు మంత్రి పదవి ఇస్తే.. పీసీసీ అధ్యక్షుడిగా ఎవరికి అవకాశం ఇస్తారే అనే



చర్చ కూడా పార్టీ వర్గాల్లో జరుగుతోంది. పీసీసీ అధ్యక్ష పదవి ఎస్టీ, బీసీల్లో ఒకరికి దక్కవచ్చని.. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్‌ల పేర్లు పరిశీలనలో ఉన్నాయని తెలుస్తోంది. అంతేకాదు, ఇంకో మంత్రికి కూడా ఉద్వాసన ఉంటుందని, ఆ స్థానంలో మరొకరిని తీసుకుంటారనే ప్రచారంం కూడా ఉంది. ఇదే సమయంలో శాఖలను కూడా మార్చుతారని సమాచారం.ఎన్నికలకు ముందు జూపల్లి కృష్ణారావు.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వంటి వారు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారు. వారికి ఆర్థిక బలం ఉంది కాబట్టి ఎన్నికల్లో గెలిచారు. అలా ఎన్నికల్లో గెలిచిన కొత్తవారు ఈసారి కాంగ్రెస్ పార్టీలో చాలామంది ఉన్నారు. కానీ వారందరినీ పక్కనపెట్టి కృష్ణారావుకు.. శ్రీనివాసరెడ్డికి మంత్రి పదవులు దక్కాయి. శ్రీనివాసరెడ్డి చేతిలో అత్యంత కీలకమైన రెవెన్యూ.. సమాచార పౌర సంబంధాల శాఖ ఉంది. కృష్ణారావు చేతిలో ఎక్సైజ్ శాఖ ఉంది. పార్టీలు మారి వచ్చిన వారికి టికెట్ ఇవ్వడమే కాకుండా.. చివరికి మంత్రి పదవులు కూడా ఇచ్చారు కొద్దిరోజులుగా కాంగ్రెస్ పార్టీలో కొంతమంది ఎమ్మెల్యేలు అంతర్గతంగా చేస్తున్న ఆరోపణలు. ఇందులో నిజం లేకపోలేదు. కాకపోతే పార్టీ భారాన్ని మొత్తం భుజాన వేసుకొని నడిపించడం అంత ఈజీ కాదు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ లోకి వచ్చిన తర్వాతనే పార్టీ దూకుడు పెరిగింది. వేగం పెరిగింది. ఆయన పిసిసి అధ్యక్షుడు అయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. కెసిఆర్ కొట్టిన దెబ్బలకు ఇంకొక పార్టీ అయితే లేచేది కాదు. కానీ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో జవసత్వాలు నింపి ఏకంగా పోటీలో నిలపాడు. అంతేకాదు కెసిఆర్ కు ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీ నే అని నిరూపించాడు. బిజెపి గులాబీ పార్టీతో కలుస్తుంది అని ప్రచారం జరుగుతున్న వేళ.. ఎన్నికలను తనకు అనుకూలంగా మార్చుకొని.. విజయం సాధించేలా చేశాడు రేవంత్ రెడ్డి.అధికారంలోకి వచ్చిన తర్వాత చాలామంది కాంగ్రెస్ ఎమ్మెల్యేల తీరు మారింది. ముఖ్యంగా రేవంత్ రెడ్డికి దక్కుతున్న గౌరవాన్ని చూసి చాలామంది అసూయ పడుతున్నారు. ఈ క్రమంలోనే తమకు మంత్రి పదవులు కావాలని డిమాండ్ చేస్తున్నారు. సహజంగానే కాంగ్రెస్ పార్టీలో అంతర్గత తగాదాలు ఎక్కువగా ఉంటాయి. ఆ పార్టీలో వ్యక్తిగత ప్రజాస్వామ్యం కూడా అధికంగా ఉంటుంది. అందువల్లే నిత్యం పదవుల కోసం కొట్లాటలు జరుగుతూనే ఉంటాయి. కాంగ్రెస్ పార్టీలో ఇది కొత్తది కాకపోయినప్పటికీ.. తెలంగాణ రాష్ట్రంలో ఆ పార్టీ నాయకులు వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. ఇది ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితికి.. భారతీయ జనతా పార్టీకి ఆయుధంగా మారింది. రేవంత్ రెడ్డి బలమైన నాయకుడు కావడంతో.. కాంగ్రెస్ పార్టీలో ఉన్న అసమ్మతిని ఎగదోసి రేవంత్ రెడ్డిని బలహీనపరిచే కుట్రలు జరుగుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.. అనిరుద్ రెడ్డి.. అద్దంకి దయాకర్.. ఇంకా కొంతమంది నాయకులు మంత్రి పదవుల కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మంత్రి పదవి కోసం ప్రయత్నాలు చేశారు. అనేక రకాలుగా లాబీయింగ్ చేపట్టారు. చివరికి కాంగ్రెస్ పార్టీ నుంచి బయటికి వచ్చి సొంతంగా పార్టీ పెట్టుకున్నారు. ఇంకా చాలామంది నాయకులు.. పదవుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ప్రయత్నాలలో భాగంగా రేవంత్ నాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీ కోరుకున్నట్టుగానే రేవంత్ రెడ్డి మీద తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. అయితే ఇది ఆ నాయకులకు ఏమాత్రం లాభం చేకూర్చకపోగా.. కాంగ్రెస్ పార్టీ మరింత బలహీనం కావడానికి కారణమవుతోంది. ఒకవేళ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇప్పుడున్న పరిస్థితుల్లో బలహీనమైపోతే.. ఇక జన్మలో తెలంగాణలో అధికారంలోకి వచ్చే అవకాశం లేదు. అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కాకముందే కొంతమంది ఎమ్మెల్యేలు పక్క చూపులు చూడటం ఆందోళన కలిగిస్తోంది. అయితే ఆ ఎమ్మెల్యేలతో రేవంత్ రెడ్డి మాట్లాడకపోవడమే ఇంతటి పరిస్థితికి కారణమైందని విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటికైనా ముంచుకుపోయింది లేదని.. ఎందుకైనా మంచిది రేవంత్ రెడ్డి వాళ్లతో మాట్లాడి.. సమస్యలు పరిష్కరిస్తేనే కాంగ్రెస్ పార్టీ ఈ ముసలం నుంచి బయటపడుతుందని విశ్లేషకులు చెబుతున్నారు.

కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ వార్షిక తనిఖీ

కోరుట్ల, ఆగస్టు 31(తెలంగాణ పవర్) : కోరుట్ల పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ వార్షిక తనిఖీలో భాగంగా సందర్శించి సమగ్రంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బందితో మాట్లాడి విధుల నిర్వహణ, కేసుల దర్యాప్తు పురోగతి, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లోని కేసుల ఫైల్స్, వివిధ రకాల రిజిస్టర్లు, రికార్డులు, ఇతర ముఖ్యమైన దస్తావేజులను పరిశీలించారు. పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, రికార్డుల నిర్వహణపై సమీక్ష నిర్వహించి సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించిన డీఎస్పీ.. పరిశుభ్రత, రికార్డుల సక్రమ నిర్వహణతో పాటు ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజల సమస్యలను సానుకూలంగా స్వీకరించి, చట్టపరంగా వేగవంతమైన పరిష్కారం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.



శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సిబ్బంది అంకితభావం, క్రమశిక్షణ, అప్రమత్తతతో విధులు నిర్వహించాలని సూచించారు.
ఈ తనిఖీలో కోరుట్ల సీఐ కే. లక్ష్మీనారాయణ, ఎస్ఐ జి. శ్యామ్ రాజ్తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పక్కా స్కెచ్‌తోనే మణుగూరు శివ హత్య.. 23 మంది 'ఎంకే గ్యాంగ్' సభ్యుల అరెస్ట్!

పాత కక్షలతోనే దారుణం.. నేతాజీ గ్రౌండ్‌కు పిలిచి మూకుమ్మడి దాడి

గ్యాంగ్‌ల పేరుతో చెలరేగితే కఠిన చర్యలు తప్పవని పోలీసుల హెచ్చరిక

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 31 తెలంగాణ పవర్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో సంచలనం సృష్టించిన సింహాద్రి శివకుమార్ అలియాస్ శివ (27) హత్య కేసు మిస్టరీని పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ఈ దారుణానికి పాల్పడిన "ఎంకే (ఎంకే - మణుగూరు ఖాందాన్)" గ్యాంగ్‌కు చెందిన 23 మందిని సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో మొత్తం 27 మంది నిందితులను గుర్తించగా, పరారీలో ఉన్న మరో నలుగురి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

పోలీసుల దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం.. మృతుడు శివకుమార్ హైదరాబాద్‌లో ఇంటీరియర్ పనులు చేస్తుంటాడు. అతని వద్ద పనిచేసే సతీష్‌కు, మణుగూరుకు చెందిన ఎంకే గ్యాంగ్ సభ్యుడు ఈర్ల లోకేష్‌కు మధ్య పాత గొడవలు ఉన్నాయి. ఈ వివాదంలో తన వద్ద పనిచేసే సతీష్‌కు శివకుమార్ అండగా నిలబడ్డాడు. ఈ విషయాన్ని లోకేష్.. ఎంకే గ్యాంగ్ లీడర్ అయిన జెట్‌పట్ రమ్యాకాంత్ అలియాస్ రమ్మీ అలియాస్ జెట్టి దృష్టికి తీసుకెళ్లాడు. దీంతో జెట్టి..శివకుమార్‌కు పలుమార్లు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడ్డాడు.

ఈ క్రమంలోనే ఆగస్టు 26న సతీష్‌కు జెట్టి ఫోన్ చేసి బెదిరిస్తుండగా, పక్కనే ఉన్న శివకుమార్ ఫోన్ లాక్కుని గట్టిగా ప్రశ్నించాడు. దీంతో ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఆ కోపంతో రగిలిపోయిన జెట్టి.. "నువ్వా.. నేనా.. ఎవరో ఒకరం బ్రతికి ఉండాలి, మణుగూరు రా చూసుకుందాం'' అని శివకుమార్‌కు సవాల్ విసిరాడు.

జెట్టి సవాల్‌తో ఆగస్టు 27 ఉదయం శివకుమార్ తన స్నేహితుడు ఉదయ్ కిరణ్‌తో కలిసి హైదరాబాద్ నుంచి మణుగూరులోని నేతాజీ గ్రౌండ్‌కు చేరుకున్నాడు. మాట్లాడుకుందామని వారిని అక్కడికి రప్పించిన జెట్టి, సాదిక్, వినయ్, దినేష్ తదితర గ్యాంగ్ సభ్యులు.. అప్పటికే వేసుకున్న పథకం ప్రకారం శివకుమార్‌పై మూకుమ్మడిగా దాడి చేసి విచక్షణారహితంగా కొట్టి దారుణంగా హత్య చేశారు. శివ స్నేహితుడైన ఉదయ్ కిరణ్‌పైనా హత్యాయత్నానికి పాల్పడగా, అతడు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు.

రేగులగండి అడవిలో పోలీసుల వల: హత్య అనంతరం నిందితులు నేరుగా మణుగూరు రేగులగండి అటవీ ప్రాంతంలోకి పారిపోయి తలదాచుకున్నారు. పక్కా సమాచారంతో ఆగస్టు 31 (సోమవారం) ఉదయం 8 గంటల ప్రాంతంలో పోలీసులు అటవీ ప్రాంతాన్ని జల్లెడ పట్టి 23 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న వస్తువులు: 9 ద్విచక్ర వాహనాలు ,20 మొబైల్ ఫోన్లు , దాడికి ఉపయోగించిన కర్ర, చేతి కడియం

అసలేంటీ ' ఎంకే గ్యాంగ్'? : ప్రధాన నిందితుడు జెట్టి గత రెండేళ్లుగా "ఎంకే (మణుగూరు ఖాందాన్)" పేరుతో ఒక గ్యాంగ్‌ను ఏర్పాటు చేసి, యువతను అందులో సభ్యులుగా చేర్చుకుంటున్నాడు. వీరు "టీం ఎంకే" పేరుతో వాట్సాప్ గ్రూపులు, ఇన్‌స్టాగ్రామ్ పేజీలు నిర్వహిస్తూ ఆధిపత్యం చలాయించే ప్రయత్నం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పట్టుబడిన వారిలో కొందరిపై గతంలోనే పేకాట, కొట్లాట, దోపిడీ (డెకాయిటీ) వంటి కేసులు నమోదై ఉన్నాయని, అయితే వీరికి గంజాయి ముఠాలతో సంబంధాలు ఉన్నట్లు ఎలాంటి ఆధారాలు లభించలేదని పోలీసులు స్పష్టం చేశారు.

ఆకతాయి గ్యాంగ్‌లకు పోలీసుల వార్నింగ్ :

మణుగూరు పట్టణంలో ఎవరైనా గ్యాంగ్‌ల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. యువత ఇలాంటి చెడు మార్గాలకు దూరంగా ఉండాలని సూచించారు. అసాంఘిక శక్తుల గురించి సమాచారం ఉన్నవారు నిర్భయంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు.



ఓల్డ్ సిటీలో మెట్రో అడుగులు...

833 స్థలాల స్వాధీనం

హైదరాబాద్, ఆగస్టు 31, (న్యూస్ పల్స్)హైదరాబాద్ పాతనగరం మెట్రో విస్తరణ పనులను వేగవంతం చేయాలని ఊఓఖీఒ, ఊంఓఒ అదనపు ఎండీ బి.అజిత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. దారుషిఫా నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల మార్గంలో రోడ్డు విస్తరణ పనులను ఆయన పరిశీలించారు. మొత్తం 888 ప్రభావిత ఆస్తుల్లో 833 ఇప్పటికే స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. మిగిలిన 55 ఆస్తుల్లో ఉన్న వారసత్వ, పురాతన భవనాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. విద్యుత్, నీటి పైపులు తదితర యుటిలిటీల తరలింపును, ఆస్తుల తొలగింపును వేగవంతం చేసి త్వరగా ఆర్వోడబ్ల్యూ అందుబాటులోకి తేవాలని సూచించారు.హైదరాబాద్ పాతనగరం మెట్రో రైలు విస్తరణ పనులనుమరింత వేగవంతం చేసేందుకు అధికారులు చర్యలు ముమ్మరం చేశారు. మెట్రో కారిడార్ నిర్మాణానికి సంబంధించిన అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి భూసేకరణ, ఆస్తుల తొలగింపు, యుటిలిటీల తరలింపు పనులను త్వరగా పూర్తి చేయాలని హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (ఊఓఖీఒ), హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ (ఊంఓఒ) అదనపు మేనేజింగ్ డైరెక్టర్ బి.అజిత్‌రెడ్డి ఆదేశించారు. ఇవాళ ఆయన ఓల్డ్‌సిటీలో దారుషిఫా నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల పరిధిలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మెట్రో రైల్ చీఫ్ ఇంజినీర్ ఎస్.భాస్కర్‌రెడ్డితో కలిసి వివిధ ప్రాంతాల్లో పర్యటించి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కారిడార్ అభివృద్ధికి మొత్తం 888 ప్రభావిత ఆస్తులను గుర్తించగా.. ఇప్పటివరకు 833 ఆస్తులను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వివరించారు. మిగిలిన 55 ఆస్తులకు సంబంధించి వారసత్వ కట్టడాలు, పురాతన భవనాలు ఉండటంతో వాటి విషయంలో తీసుకుంటున్న చర్యలపై అజిత్‌రెడ్డి సమీక్షించారు. చారిత్రక నిర్మాణాలకు ఇబ్బంది కలగకుండా, మెట్రో పనులకు అవసరమైన మార్గాన్ని నిర్ధం చేసేందుకు ప్రత్యామ్నాయ చర్యలను పరిశీలించాలని సూచించారు. మెట్రో కారిడార్‌లో విద్యుత్ తీగలు, స్తంభాలు, వాటర్ వర్క్స్ పైప్‌లైన్లు తదితర యుటిలిటీలు పనులకు అడ్డంకిగా మారకుండా వాటిని సురక్షితంగా తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు ఎండీ ఆదేశించారు. భూసేకరణ పూర్తయిన ప్రాంతాల్లో ప్రభావిత ఆస్తుల తొలగింపును కూడా త్వరగా పూర్తి చేయాలని సూచించారు.పాతనగరం మెట్రో పనులను వేగంగా పూర్తిచేసి స్థానిక ప్రజలకు మెరుగైన ప్రజా రవాణా సౌకర్యం అందించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలను అధికారులు చిత్తశుద్ధితో అమలు చేయాలని అజిత్‌రెడ్డి పేర్కొన్నారు. మెట్రో పనులకు స్థానిక ప్రజల నుంచి సానుకూల స్పందన లభిస్తోందని, వారు తమవంతు సహకారం అందిస్తున్నారని తెలిపారు. కారిడార్‌కు సంబంధించిన అన్ని ప్రభుత్వ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి త్వరితగతిన రైట్ ఆఫ్ వే అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. భూసేకరణలో ఎదురైన సవాళ్లను అధిగమించేందుకు కృషి చేసిన రెవెన్యూ అధికారులను ఆయన అభినందించారు. త్వరలోనే మిగిలిన భూసేకరణ పూర్తి చేసి ప్రాజెక్టును పట్టాలెక్కించాలని అన్నారు

హోమియోపతి వైద్యంతో సర్వరోగ నివారణకు కృషి చేస్తున్న డాక్టర్ బసవ ఆనందం సేవలు అభినందనీయం.. రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ .



హోమియోపతి వైద్యంతో సర్వరోగ నివారణకు కృషి చేస్తున్న ప్రముఖ హోమియోపతి వైద్యులు డాక్టర్ బసవ నందం చేస్తున్న వైద్య సేవలు అభినందనీయమని రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ పేర్కొన్నారు.

హోమియోపతి వైద్య రంగంలో రాష్ట్రంలో పేర్కొందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ దండేపు బసవ నందం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈశ్వరప్ప హోమియోపతి హాస్పటల్ నూతన భవనాన్ని నగరంలోని చిక్కడపల్లి తారగాన్ సభ వీధిలో హాస్పిటల్ నూతనభవనం ప్రారంభోత్సవ సోమవారం జరిగింది. ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె లక్ష్మణ్ హాజరై మాజీ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎలక్షన్ మాట్లాడుతూ దేశంలో వైద్య రంగాన్ని విస్తరించి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రధాని మోడీ ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. బీబీనగర్లో ఎయిమ్స్ హాస్పిటల్ ను ఏర్పాటు చేసి నిత్యం వేలాది మందికి వైద్యశాల అందిస్తున్నారని తెలిపారు. ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఆయుర్వేద అభివృద్ధికి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతి ఒక్కరు కూర్చాలని సూచించారు. డాక్టర్ బసవ నందం మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా హోమియోపతి వైద్యం చేస్తూ వేలాది మందికి అనేక రకాల రోగాలను నయం చేసినట్లు తెలిపారు. హోమియోపతి ప్రజలు నమ్మకం పెట్టాలని సూచించారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే సిహెచ్ మదన్ రెడ్డి, గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ దంపతులు పావని వినయ్ కుమార్, బిఆర్ఎస్ యువజన నాయకులు ముఠా జై సింహ, ప్రత్యేక ఆహ్వానితులు జేఎస్పీఎస్ ప్రభుత్వ హోమియోపతి మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ లింగరాజు, , ఐ హెచ్ పి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి చంద్రశేఖర రావు, ఐ హెచ్ పి గ్రేటర్ హైదరాబాద్ ఉ అధ్యక్షులు డాక్టరు మధు వారణాసి, ఐ హెచ్ పి రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎంఎన్ రాజులు డాక్టర్ బసవ నందం తదితరులు హాజరయ్యారు.బల్దిపూర్ ఆశ్రమం పీఠాధిపతి శ్రీ దత్తగిరి మహారాజ్ పాల్గొన్నారు

ఎన్టీఆర్ స్టేడియంలో గాంధీ శిల్ప్ బజార్. మొదలైన హస్తకళల ప్రదర్శన.



ఎన్టీఆర్ స్టేడియంలో గాంధీ శిల్ప్ బజార్ హస్తకళల ప్రదర్శన మొదలైంది. తెలంగాణ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను శనివారం సాయంత్రం సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.ఎం.భాష లాంఛనంగా ప్రారంబించారు. కళాకారులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించి హస్తకళా ఉత్పత్తులకు ప్రాచుర్యం కల్పించే లక్ష్యంతో తెలంగాణ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ ఈ ప్రత్యేక ప్రదర్శనను ఏర్పాటు చేసింది. గాంధీ శిల్స్ బజార్-2026 పేరుతో నిర్వహిస్తున్న ప్రదర్శనలో

సిల్వర్ ఫిలిగ్రీ, చెరియాల్ పెయింటింగ్స్, డోక్రా, లాక్ బ్యాంగిల్స్, నిర్మల్ టాయ్స్, నిర్మల్ పెయింటింగ్స్, ఫర్నిచర్, బ్రాస్,ఇతర మెటల్ ఉత్పత్తులు, దుర్రీలు కార్పెట్లు, ఫ్లోర్ కవరింగ్స్, బంజారా సామాగ్రి సహ ఎంబ్రాయిడరీ, ముత్యాలు, కలంకారి, కాశ్మీరి శాలువాలు, జూట్ ఉత్పత్తులు, టెర్రకోటా బొమ్మలు ఉన్నాయి. అదేవిధంగా గద్వాల్, పోచంపల్లి, నారాయణపేట, సిద్దిపేట గొల్లభామ చీరలు, మంగళగిరి, ఉప్పాడ, బనారస్, వెంకటగిరి చీరలతో పాటు దేశవ్యాప్తంగా సుమారు 150 మంది కళాకారులు, నేత కార్మికుల ఉత్పత్తులతో కొలువుతీరిన ప్రదర్శన సెప్టెంబర్ 7వ తేదీ వరకు కొనసాగుతుందని నిర్వాహకులు వెల్లడించారు.

రాష్ట్ర ప్రజలకు ధరణి తో దరిద్రం.. భూభారతితో భయభ్రాంతులు



- గత ప్రభుత్వంలో కేసీఆర్ ఫ్యామిలీ ప్రస్తుతం రేవంత్ బ్రదర్స్ బాగుపడ్డారు..
- కాంగ్రెస్ వచ్చాక కౌలు రైతులు ఆగం అసలు రైతులు భరోసా లేదు..
- 22 ఏ రద్దు చేయకపోతే చీపుర్లు చాటలతో అసెంబ్లీని ముట్టడిస్తాం..
- 30% కమిషన్ల పేర్లతో కాంగ్రెస్ ప్రభుత్వం..
- ప్రభుత్వంకు నిధులు రావాలంటే భూములే ఆధారం..
- రియల్ ఎస్టేట్ పై ఉన్న అవగాహన ప్రజా పాలనపై లేదు రేవంత్ రెడ్డికి..
- 22 ఏ పై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలి..
- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు..

సిద్దిపేట ఆగస్ట్31: తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ధరణి దరిద్రమైంది భూభారతి భయభ్రాంతులకు గురిచేస్తుంది అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు అన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఆర్డిఓ కార్యాలయం ఎదుట సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్ ఆధ్వర్యంలో 22 ఏ నిషేధిత భూముల అక్రమాలపై మహాధర్నా కార్యక్రమంలో మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు, నిజాంబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ లతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 22ఖ జీవో వల్ల 50 లక్షల మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారని రైతులు తమ భూములను ఎలా కాపాడుకోవాలో అని అయోమయంలో ఉన్నారని తెలిపారు. కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తామని ఎన్నికలలో హామీలు ఇచ్చి అసలు రైతులకు అసలు భూమే లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం తెచ్చిన ధరణి ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తున్న భూభారతితో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వారి పాలనలతో ప్రజలు ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదని అన్నారు. గత ప్రభుత్వం కుటుంబాల పాలన చేస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదమ్ముల పాలన చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. రెవెన్యూ శాఖ ప్రభుత్వం కలిసి 30% కమిషన్ తీసుకుంటుందని ఆరోపించారు. భూముల మీద ఆరోపణలు చేసి భూములను స్వాధీనం చేసుకొని తర్వాత అధిక ధరలు అమ్ముకొని ఎదుగుతున్నారన్నారు. 22 ఏ పై శ్వేత పత్రం విడుదల చేసి సుప్రీంకోర్టు జడ్జితో విచారణ చేపట్టాలని అన్నారు. అసెంబ్లీ ప్రారంభం కు ముందే 22ఖ ను రద్దు చేయాలని లేని పక్షంలో అసెంబ్లీ ముట్టటించడానికి ప్రజల కోసం జైలుకు వెళ్లడానికి లాటి దెబ్బలు తినడానికైనా సిద్ధంగా ఉన్నామని అన్నారు. అనంతరం మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 22 ఏను సవరిస్తామని చెప్పి సవరించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పెనం మీద నుండి పొయ్యిలోకి పర్యటట్లు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూములు కూడా 22 ఏ లో ఉన్నాయని చెప్పారు మరి వారు దరఖాస్తు పెట్టారా ఒకవేళ 22 ఏ లో ఉంటే అది ఎలా తీసేసారో చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేషన్ ద్వారా ప్రతి ఒక్కరికి ఐదు కిలోల రేషన్ బియ్యం ఇస్తే కేవలం ఒక కిలో రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చి కార్డుల పైన రేవంత్ బొమ్మ పెట్టడం ప్రధాని నరేంద్ర మోడీ బొమ్మ పెట్టకపోవడం విడ్డూరమన్నారు. రైతుల భూములను నిషేధ జాబితాలో పెట్టిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు కూడా నిషేధించాలని ఒక సంవత్సరంలో కాంగ్రెస్ ఖాళీ కాబోతుందని జోస్యం చెప్పారు. సెప్టెంబర్ 7న అసెంబ్లీ ప్రారంభమయ్యే లోపు జీవన తొలగించకపోతే రైతులతో కలిసి చాటలు చీపురులతో అసెంబ్లీని ముట్టడిస్తామన్నారు. అనంతరం నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ వ్యవస్థను వాఫ్ బోర్డుగా సీఎం రేవంత్ ఉద్దీన్ మార్చారని కాంగ్రెస్ అంటే ముస్లిం ముస్లిం అంటే కాంగ్రెస్ అని పేర్కొన్నారు. దేశ వనరుల పైన కేవలం ముస్లింలకు మాత్రమే చెందుతుంది అని గతంలో మన్మోహన్ చెప్పినట్లు గుర్తు చేశారు. రాష్ట్ర ఖజానాను పెంచాలి అంటే కాంగ్రెస్ ప్రభుత్వం నేతల ఖజానాను పెంచుకుంటున్నారన్నారు. 22ఖ నుండి కోర్టు ఎకరాల జీవన తొలగించాలని పేర్కొన్నారు. ప్రజలు ఎవరైనా ఆత్మహత్యకు పాల్పడితే దానికి బాధ్యులు ముఖ్యమంత్రి రేవంత్ బాధ్యత వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు దూది శ్రీకాంత్ రెడ్డి, వంగ రామచంద్ర రెడ్డి, మోహన్ రెడ్డి, అంబటి బాలేష్ గౌడ్, తోడుపునూరి వెంకటేష్, బాసంగారి వెంకట్, జిల్లా బిజెపి నాయకులు, రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

1000 రోజులు కాంగ్రెస్ పాలనలో ,ప్రజల సమస్యలపై,వైఫల్యాలపై బీఆర్ఎస్ సమరశంఖం

- మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు



నాగర్ కర్నూల్ జిల్లా: ప్రతినిధి తెలంగాణ పవర్: ఆగష్టు -31: నాగర్కర్నూల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ సమరశంఖం పూరించింది.

ఏడు రోజుల పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

సోమవారం నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన దిశానిర్దేశం చేశారు.

తిమ్మాజీపేట, బిజినపల్లి, నాగర్కర్నూల్ రూరల్,టౌన్ తెలకపల్లి, తాడూరు మండలాల నుంచి హాజరైన ముఖ్య నాయకులతో భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటానికి మహిళలు, యువత, విద్యార్థులు, రైతులు సహా అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున కదిలి వచ్చి విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో 100 రోజుల్లో 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేస్తామని చెప్పి ప్రజలకు ఎన్నో ఆశలు కల్పించింది.

కానీ నేడు ఆ హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనపై ఉంది.

ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమిటి?

అందులో ఎన్ని అమలు చేశారు?

ఎన్ని అమలు చేయలేదు?

అమలు చేయని హామీల వల్ల ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులు ఏమిటి?

ఈ అంశాలను ప్రతి గ్రామంలో ప్రజలకు వాస్తవాలు, నిజాలు అధికారిక గణాంకాలను ఆధారంతో సహా వివరించాలి.

ప్రతి రోజు ప్రతి గ్రామంలో ప్రజలకి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపైన చర్చ కార్యక్రమం చేయాలి

ప్రతి మండల్ స్థాయి నాయకుడు తన పరిధిలోని గ్రామాలను నిరంతరం సందర్శించాలి...

జిల్లా కేంద్రంలో,ప్రతి మండలంలో- నిరసన కార్యక్రమాలు

పార్టీ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో,ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ వైఫల్యాలపై సచేపట్టనున్న నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలి.

మండల నాయకత్వం ముందుగానే కార్యాచరణ రూపొందించి:

లి నాయకులు, కార్యకర్తల సమన్వయం చేసుకొని గ్రామాల వారీగా బాధ్యతలు తీసుకొని ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన కార్యక్రమాల నిర్వహణ కోసం కృషి చేయాలి

కేవలం కార్యక్రమం నిర్వహించడం కాదు... ప్రజా సమస్యకు పరిష్కారం వచ్చే వరకు పోరాటం కొనసాగించాలి.

లిమహిళల సమస్యలపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి

మహిళలకు ఇచ్చిన హామీల అమలు విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మహిళలతో కలిసి గ్రామస్థాయి నుంచి మండలస్థాయి వరకు కార్యక్రమాలు నిర్వహించాలి.

మహిళలతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి:

మహిళలకు ఇచ్చిన హామీలు

వాటి అమలు పరిస్థితి

మహిళలకు సంబంధించిన సంక్షేమ పథకాల ప్రస్తుత పరిస్థితి

పెండింగ్లో ఉన్న ప్రయోజనాలు వంటి అంశాలపై చర్చించాలి.

మహిళల సమస్యలను మహిళల గొంతుతోనే ప్రజల్లోకి తీసుకెళ్లాలి.

విద్యార్థులు, యువత సమస్యలపై పోరాటం

విద్యార్థులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను గ్రామం నుంచి మండల స్థాయి వరకు గుర్తించాలి.

ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లు, ఉద్యోగాలు, నోటిఫికేషన్లు, నిరుద్యోగ సమస్య వంటి అంశాలపై విద్యార్థులు, యువతతో చర్చలు నిర్వహించి అవసరమైన చోట ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు చేపట్టాలి.

రైతుల సమస్యలను ప్రధాన అజెండాగా తీసుకోవాలి

ప్రతి గ్రామంలో రైతులతో సమావేశమై వారి సమస్యలను నమోదు చేయాలి.

రైతు బంధు పైన

రైతు రుణమాఫీపైన

సాగునీరు

ఎరువులు, విత్తనాల లభ్యత

కరెంట్ పైన

వంటి అంశాలను గుర్తించి ప్రభుత్వ వైపాల్యాలను రైతుల దృష్టికి తీసుకెళ్లాలి.

ప్రజల సమస్యలపై ప్రతి గ్రామంలో ప్రత్యేక దృష్టి పెట్టాలి

ప్రతి నాయకుడు గ్రామంలో ఉండాలి.

ప్రతి కార్యకర్త ప్రజల మధ్య ఉండాలి.

ప్రతి సమస్యపై స్పందించాలి.

ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రజలకే గుర్తు చేయాలి.

ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలి.

పార్టీ ఆదేశాలను క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయాలి.

గ్రామ స్థాయిలో పార్టీ బలపడితేనే రేపు మనం అధికారంలోకి రాగలం

అందుకే ప్రతి బీఆర్ఎస్ నాయకుడు, ప్రతి కార్యకర్త ప్రజల మధ్యకు వెళ్లి... ప్రజల సమస్యలపై పోరాడి... ప్రజల గొంతుకగా నిలవాలి.

ఈ సమావేశంలో అన్ని గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న12,000 కోట్ల స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి: - ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మోని బంగారు బాబు

నాగర్ కర్నూల్ లో ఏబీవీపీ రాష్ట్ర పిలుపుమేరకు వీ=వా ఆఫీస్ ముందు ఏబీవీపీ ఆందోళన

నాగర్ కర్నూల్ జిల్లా: ప్రతినిధి తెలంగాణ పవర్: ఆగష్టు-31: తెలంగాణ ఏబీవీపీ రాష్ట్ర పిలుపుమేరకు ఆఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఆాదీఎా) నాగర్ కర్నూల్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యలపై మరియు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ రీటంబర్స్ మెంట్ తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ విద్యార్థులతో వీ=వా ఆఫీస్ ముందు ఆాదీఎా నాయకులు ఆందోళన చేపట్టారు

ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం ఏబీవీపీ నాయకులు డిప్యూటీ వీ=వా గారికి వినతి పత్రం అందజేశారు

ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మోని బంగారు బాబు, నగర కార్యదర్శి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.... రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని తీవ్రంగా మండిపడ్డారు..

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లకు సంబంధించిన సుమారు రూ. 12,000 కోట్ల బకాయిలు విడుదల కాకపోవడంతో వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. ఫీజులు చెల్లించలేక అనేక మంది విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించలేని పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

పేద విద్యార్థులకు విద్యను అందుబాటులో ఉంచాల్సిన ప్రభుత్వం, బకాయిలను విడుదల చేయకుండా వారి విద్యాభ్యాసానికి ఆటంకం కలిగించడం సరికాదని ఏబీవీపీ నాయకులు అన్నారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లను విడుదల చేసి విద్యార్థుల సమన్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఏబీవీపీ నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రభుత్వం తమ డిమాండ్లను నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే విద్యార్థులంతా ఏకమై ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తీసుకొస్తారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ప్రసాద్ కుమార్, నగర సంయుక్త కార్యదర్శి శివ, మార్కండేయ, డానియల్, లోకేష్, జగన్, మహేష్, భరత్,శివ ఏబీవీపీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

కాలుష్య రహిత ఇంధన కార్యాచరణ వేగం పెంచాలి

‘బీఆర్‌ఈ సమ్మిట్-2026’ రోడ్‌షో హైదరాబాద్ చేరిన నేపథ్యంలో ప్రభుత్వం పిలుపు

న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నవంబరు 2 నుంచి 5 వరకు ‘భారత పునరుత్పాదక ఇంధన సదస్సు-ప్రదర్శన’ (బీఆర్‌ఈ)

ఈ సన్నాహకాల్లో భాగంగా కాలుష్య రహిత ఇంధన రంగ భాగస్వాములను ఒక వేదికపైకి తెస్తూ జాతీయ స్థాయిలో మూడోదిగా హైదరాబాద్ రోడ్‌షో

హైదరాబాద్, ఆగస్టు 31, 2026: జాతీయ స్థాయిలో అత్యంత భారీదైనా “భారత పునరుత్పాదక ఇంధన సమ్మిట్ అండ్ ఎక్స్‌పో-2026” (బీఆర్‌ఈ సమ్మిట్)లో భాగంగా తొలి రెండో రోడ్‌షోలను జైపూర్, ముంబయి నగరాల్లో నిర్వహించారు. ఈ ప్రాంతీయ రోడ్‌షోల పరంపర ఉత్తేజాన్ని హైదరాబాద్‌లో కొనసాగిస్తూ ప్రభుత్వ, పారిశ్రామిక, పునరుత్పాదక ఇంధన రంగ ప్రముఖులు ఈ రోజు హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. దేశం 2030 నాటికి 500 గిగావాట్ల శిలాజేతర ఇంధన సామర్థ్యం సాధించాలనే లక్ష్యం దిశగా భారత్ శరవేగంగా పురోగమిస్తున్న తరుణంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర శక్తియుత కాలుష్య రహిత ఇంధనావరణ వ్యవస్థను జాతీయ స్థాయిలో ప్రస్ఫుటం చేసింది. అంతేకాకుండా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల విభిన్న కాలుష్య రహిత ఇంధన సామర్థ్యం, పెట్టుబడి అవకాశాలను కూడా వెల్లడించింది.

పునరుత్పాదక ఇంధన విస్తరణ, సాంకేతికత, తయారీ, పారిశ్రామికాభివృద్ధి, మౌలిక సదుపాయాలు, ఆవిష్కరణలు-పెట్టుబడులు తదితర రంగాల రీత్యా జాతీయ ఇంధన రూపాంతరీకరణలో దక్షిణాదిలోని ఈ మూడు రాష్ట్రాలకూ కీలక, పరస్పర పూరక సామర్థ్యం ఉంది. ప్రగతిశీల విధానాలు, పెరుగుతున్న ఇంధన ప్రాజెక్టుల సంఖ్య, అవకాశాలతో జాతీయ పునరుత్పాదక ఇంధన రంగ వృద్ధిలో తదుపరి దశకు ఈ మూడు రాష్ట్రాలూ శక్తివంచన లేకుండా దోహదం చేయగలవు. ఈ నేపథ్యంలో నవ్య-పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యాన ఈ రోడ్‌షోను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ప్రభుత్వాల నాయకులు, సస్టెయినబుల్ ప్రాజెక్ట్స్ డెవలపర్స్ అసోసియేషన్, ఇండియన్ సోలార్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్‌ల ప్రతినిధులు ఒకే వేదికపైకి వచ్చారు.

అంతర్జాతీయ సౌర కూటమి 9వ సమావేశం, గ్రీన్ హైడ్రోజన్‌పై 4వ అంతర్జాతీయ సదస్సుతోపాటు బీఆర్‌ఈ సమ్మిట్-2026ను నిర్వహిస్తున్నారు. ప్రపంచ అగ్రగాములు, విధాన రూపకర్తలు సహా పారిశ్రామికులు, పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు తదితరులందరూ ఈ సదస్సు ద్వారా ఒకే వేదికపైకి వచ్చారు.

ఈ సందర్భంగా సస్టెయినబుల్ ప్రాజెక్ట్స్ డెవలపర్స్ అసోసియేషన్ పాలక మండలి సభ్యుడు శ్రీ రవివర్మ తొలుత ఆహూతులకు స్వాగతం పలకడంతోపాటు రోడ్‌షో నేపథ్యాన్ని వివరించారు.

ఈ మేరకు పారిశ్రామిక సహకార బలోపేతం లక్ష్యంగా వాటాదారుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, బీఆర్‌ఈ సమ్మిట్-2026 వ్యూహాత్మక బృహత్ప్రణాళికను విశదీకరిస్తూ హైదరాబాద్ రోడ్‌షో ఒక సమగ్ర కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇందులో భాగంగా కాలుష్య రహిత ఇంధన రూపాంతరీకరణ వైపు భారత్ ప్రస్థానాన్ని వివరిస్తూ, న్యూఢిల్లీ సమ్మిట్ స్థాయిని ఆవిష్కరిస్తూ- ‘ఇండియాస్ రెన్యూవబుల్ ఎనర్జీ జర్నీ’, ‘బీఆర్‌ఈ సమ్మిట్ అండ్ ఎక్స్‌పో-2026’ పేరిట రెండు చిత్రాలను ప్రదర్శించారు.

అటుపైన నవ్య-పునరుత్పాదక ఇంధన మంత్రిత్వశాఖ సీనియర్ ప్రతినిధి ఒకరు వివిధ అంశాలను విశదీకరించారు. ఈ మేరకు జాతీయ-అంతర్జాతీయ భాగస్వాముల కోసం వ్యూహాత్మక లక్ష్యాలు, ప్రధానాంశాలు, ప్రతిపాదిత భాగస్వామ్య చట్రం తదితరాల గురించి వివరించారు. అనంతరం ‘ఓఈఎం’లు, ప్రాజెక్ట్ డెవలపర్లు, పెట్టుబడిదారులకుగల వ్యాపార అవకాశాలు, వాణిజ్య భాగస్వామ్య నమూనాలపై ఒక ప్రత్యేక గోష్ఠి కూడా నిర్వహించారు. దీంతోపాటు అధికారిక బీఆర్‌ఈ సమ్మిట్ డిజిటల్ పోర్టల్, మొబైల్ అప్లికేషన్‌పై ప్రత్యక్ష ప్రదర్శన-వివరణ కార్యక్రమం కూడా నిర్వహించారు.

ఆంధ్రప్రదేశ్ నూతన, పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ (ఎన్‌ఆర్‌ఈడీసీఏపీ) వైస్ ఛాన్సలర్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కమలాకర్ బాబు మెరుపు మాట్లాడుతూ... 2029 నాటికి 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని జోడించాలనే లక్ష్యం నిర్దేశించుకున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సమీకృత పరిశుద్ధ ఇంధన విధానం-2024 కింద రాష్ట్రం రూపొందించిన ప్రతిష్ఠాత్మక పరిశుద్ధ ఇంధన రోడ్‌మ్యాప్‌ను ఆయన వివరించారు. పునరుత్పాదక ఇంధనం, నిల్వ, గ్రీన్ హైడ్రోజన్, బయోఫ్యూయల్స్, పరిశుద్ధ ఇంధన తయారీ, పునరుత్పాదక ఇంధన తయారీ జోన్ (ఆర్‌ఈఎమ్‌జెడ్) వంటి ప్రాజెక్టులతో రాష్ట్ర బలమైన పెట్టుబడి ప్రతిపాదననూ ఆయన వివరించారు. ఇవి ఆంధ్రప్రదేశ్‌ను పరిశుద్ధ ఇంధన పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా నిలుపుతాయని శ్రీ కమలాకర్ బాబు తెలిపారు. పరిశుద్ధ ఇంధన అవకాశాలను ప్రదర్శించడానికి, పెట్టుబడిదారులు, పారిశ్రామిక భాగస్వాములతో చర్చలు జరపడం లక్ష్యంగా భారత పునరుత్పాదక ఇంధన సదస్సు, ఎక్స్‌పో-2026లో క్రియాశీల భాగస్వామ్యం కోసం రాష్ట్రం ఆసక్తిగా ఉందనీ ఆయన తెలిపారు.

తమిళనాడు గ్రీన్ ఎనర్జీ కార్పొరేషన్ లిమిటెడ్ డైరెక్టర్ (ఫైనాన్స్) శ్రీమతి బి. రాజేశ్వరి మాట్లాడుతూ... పునరుత్పాదక ఇంధన రంగంలో, ముఖ్యంగా పవన, సౌర విద్యుత్ రంగాల్లో



తమిళనాడు సుదీర్ఘకాల నాయకత్వాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. రాష్ట్రంలో సమీకృత పునరుత్పాదక ఇంధన వ్యవస్థ బలోపేతం కోసం రూపొందించిన ప్రణాళికలను ఆమె వివరించారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తిని అనుసంధానించడంలో, గరిష్ఠ విద్యుత్ అవసరాలను తీర్చడంలో ఇంధన నిల్వ, పంప్డ్-స్టోరేజ్ ప్రాజెక్టుల ప్రాముఖ్యత పెరుగుతోందని ఆమె స్పష్టం చేశారు. సరళీకృత, ఆన్‌లైన్ ఆమోద ప్రక్రియల ద్వారా పెట్టుబడిదారులకు మరింత అనువైన వాతావరణాన్ని కల్పించడానికి రాష్ట్రం చేస్తున్న ప్రయత్నాలనూ శ్రీమతి రాజేశ్వరి ప్రముఖంగా ప్రస్తావించారు.

తెలంగాణ పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ (టీజీరెడ్కో) వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ముషారఫ్ అలీ ఫరూఖీ మాట్లాడుతూ... పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి, పరిశుద్ధ ఇంధన తయారీ కోసం ప్రోత్సాహకాలను అందించే పరిశుద్ధ, హరిత ఇంధన విధానం-2025 మద్దతుతో తెలంగాణలో పెరుగుతున్న పునరుత్పాదక ఇంధన లక్ష్యాలను ప్రముఖంగా ప్రస్తావించారు. వేగంగా పెరుగుతున్న రాష్ట్ర ఇంధన అవసరాలను పరిశుద్ధ ఇంధనం ద్వారా తీర్చాలనే రాష్ట్ర దార్శనికతనూ ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న అవకాశాలను అన్వేషించాల్సిందిగా పెట్టుబడిదారులు, తయారీదారులు, పరిశ్రమలను ఆహ్వానిస్తూ... భారత పునరుత్పాదక ఇంధన సదస్సు, ఎక్స్‌పో-2026లో క్రియాశీల భాగస్వామ్యానికి తెలంగాణ కట్టుబడి ఉందని శ్రీ ముషారఫ్ అలీ పునరుద్ఘాటించారు.

నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ (ఎంఎన్‌ఆర్‌ఈ) సంయుక్త కార్యదర్శి శ్రీ అనుపమ్ కుమార్ హైదరాబాద్ రోడ్‌షోలో ప్రసంగించారు. భారత పునరుత్పాదక ఇంధన ప్రస్థానం నూతన దశలోకి ప్రవేశించిందని ఆయన పేర్కొన్నారు. శిలాజేతర ఇంధన స్థాపిత సామర్థ్యం 300 గిగావాట్లను దాటిందనీ, 2030 నాటికి 500 గిగావాట్ల ప్రతిష్ఠాత్మక లక్ష్యం దిశగా దేశం పురోగమిస్తోందని శ్రీ అనుపమ్ కుమార్ తెలిపారు. ఈ పరివర్తన తదుపరి దశ కేవలం పునరుత్పాదక విద్యుత్ ఉత్పాదన సామర్థ్యాన్ని పెంచడానికే పరిమితం కాదన్నారు. ప్రసారం, ఇంధన నిల్వ, తయారీ, గ్రీన్ హైడ్రోజన్, డిజిటల్ టెక్నాలజీలు, ఫ్లెక్సిబుల్ పవర్, డిమాండ్‌ను కలుపుకొని... ఒక సమీకృత, విశ్వసనీయ, సౌకర్యవంతమైన పరిశుద్ధ ఇంధన వ్యవస్థను నిర్మించడంపై ఈ దశ ప్రధానంగా దృష్టి సారిస్తుందని ఆయన స్పష్టం చేశారు. పునరుత్పాదక ఇంధనం ఇకపై కేవలం పర్యావరణ అవసరం మాత్రమే కాదన్నారు. అది భారత ఇంధన భద్రత, ఆర్థిక సామర్థ్యం, పారిశ్రామిక వృద్ధి, సాంకేతిక అభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగ కల్పనకు కేంద్రంగా మారిందని శ్రీ అనుపమ్ కుమార్ పేర్కొన్నారు. సాంకేతికత, ఇంజనీరింగ్, తయారీ, పరిశోధన, వ్యవస్థాపనలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల బలాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ మూడు రాష్ట్రాలు పరిశుద్ధ ఇంధన సాంకేతికతల వినియోగదారులుగా మాత్రమే కాకుండా... భారత ఇంధన పరివర్తనలో ఉత్పత్తిదారులుగా, ఆవిష్కర్తలుగా, పెట్టుబడిదారులుగా, సాంకేతిక భాగస్వాములుగా ఎదిగే అవకాశం ఉందనీ శ్రీ అనుపమ్ కుమార్ తెలిపారు. సౌర విద్యుత్ ఉత్పాదక రంగం, పవర్ ఎలక్ట్రానిక్స్, బ్యాటరీ, ఇతర నిల్వ సాంకేతికతలు, ఎలక్ట్రోలైజర్లు, గ్రీన్ హైడ్రోజన్, దాని ఉత్పన్నాలు, గ్రిడ్ సాంకేతికతలు, డిజిటల్ ఇంధన-నిర్వహణ వ్యవస్థలు, ఏఐ-ఆధారిత అంచనాలు, ఎలక్ట్రిక్ మొబిలిటీ, బయోఎనర్జీ, అధునాతన పదార్థాల వంటి రంగాల్లో పెరుగుతున్న అవకాశాలనూ ఆయన ప్రస్తావించారు. తమ పునరుత్పాదక ఇంధన రోడ్‌మ్యాప్‌లు, పెట్టుబడి అవకాశాలు, గ్రీన్-హైడ్రోజన్, నిల్వ ప్రణాళికలు, పారిశ్రామిక సామర్థ్యాలు, ఆవిష్కరణల వ్యవస్థలను ప్రపంచానికి ప్రదర్శించడానికి భారత పునరుత్పాదక ఇంధన సదస్సు, ఎక్స్‌పో-2026ను వేదికగా ఉపయోగించుకోవాలని మూడు రాష్ట్రాలకూ ఆయన సూచించారు. వికసిత్ భారత్ దార్శనికతకు అనుగుణంగా వాగ్దానాల నుంచి అమలు వైపు పయనించడం, భారత పరిశుద్ధ ఇంధన పరివర్తనను వేగవంతం చేయడంపై స్పష్టమైన దృష్టితో... విధానాలను మూలధనంతో, మూలధనాన్ని ప్రాజెక్టులతో, సాంకేతికతను మార్కెట్లతో, రాష్ట్రాలను పెట్టుబడిదారులతో కలిపే ఒక వేదికగా బీఆర్‌ఈ సదస్సు-2026ను రూపొందించినట్లు శ్రీ అనుపమ్ కుమార్ వివరించారు.

అధికారిక కార్యక్రమాలను ముగిస్తూ, ఇండియన్ సోలార్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (ఐఎస్ఎంఏ) సెక్రటరీ జనరల్ శ్రీ అమిత్ మనోహర్ కృతజ్ఞతలు తెలియజేశారు. సదస్సు ప్రతిపాదించిన సహకార దృక్పథాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు సౌర తయారీ రంగం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు.

వరస రోడ్‌షోలు- దేశవ్యాప్త అవగాహన కార్యక్రమం

దేశవ్యాప్త అవగాహన ప్రచారంలో హైదరాబాద్ రోడ్‌షో మూడో విజయవంతమైన కార్యక్రమంగా నిలిచింది. నవంబర్‌లో జరిగే ప్రధాన సదస్సుకు ముందస్తుగా ప్రాంతీయ స్థాయిలో విస్తృత మద్దతును సమీకరించేందుకు ఈ ప్రచారాన్ని చేపట్టారు. ఆగస్టు 24న జైపూర్‌లో తొలి రోడ్‌షో, ఆగస్టు 27న ముంబయిలో రెండో రోడ్‌షో నిర్వహించారు. రాబోయే వారాల్లో అహ్మదాబాద్, లక్నో, బెంగళూరు, కోల్‌కతాలలో తదుపరి రోడ్‌షోలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. రాబోయే ప్రాంతీయ సమావేశాలలో చురుగ్గా పాల్గొనాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యుత్ సంస్థలు, పారిశ్రామిక భాగస్వాములను మంత్రిత్వశాఖ, నిర్వాహక భాగస్వాములు కోరారు.

భారత్ పునరుత్పాదక ఇంధన శిఖరాగ్ర (బీఆర్‌ఈ) సదస్సు - ప్రదర్శన 2026 గురించి:

ప్రపంచంలోనే అతిపెద్ద పునరుత్పాదక ఇంధన ప్రదర్శనలలో ఒకటైన భారత పునరుత్పాదక ఇంధన శిఖరాగ్ర సదస్సు - ప్రదర్శన 2026 స్వచ్ఛమైన ఇంధన రంగంలో భాగస్వామ్యాలను, పెట్టుబడులను పెంపొందించడానికి కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న ప్రధాన అంతర్జాతీయ కార్యక్రమం. పెట్టుబడి - ఆవిష్కరణ - స్ఫూర్తి ఇతివృత్తంతో ఈ శిఖరాగ్ర సదస్సు 2026 నవంబర్ 2 నుంచి 5 వరకు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరగనుంది. ప్రపంచవ్యాప్తంగా స్వచ్ఛ ఇంధన మార్పును వేగవంతం చేసేందుకు ప్రభుత్వాలు, విధాన రూపకర్తలు, పారిశ్రామిక దిగ్గజాలు, పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు, పరిశోధకులు, బహుపాక్షిక సంస్థలు, అంతర్జాతీయ ప్రాధికారిక సంస్థలను ఈ సదస్సు ఒకే వేదికపైకి తీసుకువస్తుంది. రీ-ఇన్వెస్ట్ సాధించిన విజయవంతమైన పరంపరను పునాదిగా చేసుకుని, ‘బీఆర్ఇ సమ్మిట్ 2026’ తన పరిధిని కేవలం పెట్టుబడులకే పరిమితం చేయకుండా విధాన రూపకల్పన, సాంకేతికత, తయారీ రంగం, ఆవిష్కరణలు, అంతర్జాతీయ సహకారం, వ్యూహాత్మక భాగస్వామ్యాల దిశగా మరింత విస్తరించింది. ఈ కార్యక్రమం అంతర్జాతీయ సౌర కూటమి (ఐఎస్ఏ) తొమ్మిదో 9వ సమావేశం, గ్రీన్ హైడ్రోజన్‌పై 4వ అంతర్జాతీయ సదస్సుతో పాటు ఏకకాలంలో జరుగుతుంది. పునరుత్పాదక ఇంధన రంగంలో భారత నాయకత్వం, ప్రపంచ సౌర ఇంధన సహకారం, అభివృద్ధి చెందుతున్న గ్రీన్ హైడ్రోజన్ వ్యవస్థ ప్రాధాన్యతను ఇది చాటిచెబుతుంది. ఈ సదస్సుకు 75కుపైగా దేశాల నుంచి ప్రతినిధులు హాజరయ్యే అవకాశం ఉంది. ఇందులో 20పైగా రాష్ట్ర ప్రభుత్వాలు, 250మందికి పైగా ఉన్నతస్థాయి ప్రతినిధులు పాల్గొననున్నారు. 80పైగా ప్రత్యేక చర్చా కార్యక్రమాలు జరుగుతాయి. 500మందికి పైగా వక్తలు పాల్గొంటారు. గ్రీన్ హైడ్రోజన్ నెట్ వర్కింగ్, అంతర్జాతీయ సౌర ఇంధన సహకారం, 400 మందికి పైగా ప్రదర్శనదారులతో మెగా ఎక్స్‌పో, 25 మందికి పైగా నాలెడ్జ్ పార్ట్‌నర్లు ఈ సదస్సులో భాగం కానున్నారు.

వ్యాపార భవిష్యత్తుకు దిశానిర్దేశం: ప్రామాణ్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2026లో మహీంద్రా యూనివర్సిటీలో గ్లోబల్ స్కాలర్స్, పరిశ్రమ ప్రముఖుల సమ్మేళనం

హైదరాబాద్, ఆగస్టు 31, 2026: మహీంద్రా యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో తొలిసారిగా నిర్వహించిన ప్రామాణ్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2026 విజయవంతంగా జరిగింది. ఈ సదస్సులో విద్యావేత్తలు, పరిశోధకులు, డాక్టరల్ విద్యార్థులు, పరిశ్రమ నిపుణులు పాల్గొని, డిజిటల్ మరియు సాంకేతికత ఆధారిత ప్రపంచంలో నాయకత్వం, సంస్థలు, మేనేజ్‌మెంట్ పరిశోధన ఏ విధంగా పరిణామం చెందుతున్నాయనే అంశాలను చర్చించారు.

“లీడర్‌షిప్ ఇన్ ది డిజిటల్ ఏజ్” అనే ఇతివృత్తంతో నిర్వహించిన ఈ సదస్సుకు మొత్తం 170 పరిశోధనా ప్రతిపాదనలు అందగా, వాటిలో 93 ప్రతిపాదనలు ఆమోదం పొందాయి. మొత్తం 59 పరిశోధనా ప్రదర్శనలు నిర్వహించగా, ఇందులో 41 పరిశోధనా పత్రాలు, 18 పోస్టర్లు ఉన్నాయి. భారత్‌తో పాటు విదేశాలకు చెందిన 26కు పైగా ప్రముఖ విద్యాసంస్థలు ఈ సదస్సులో పాల్గొన్నాయి. వీటిలో బకింగ్‌హామ్‌షైర్ న్యూ యూనివర్సిటీ (యూకే), గ్లోబల్‌నెక్స్ట్ యూనివర్సిటీ (మలేషియా), ఎన్ వై యు స్టెర్న్ (న్యూయార్క్), ఐ ఐ ఎం లక్నో, ఐ ఐ టి ఖరగ్‌పూర్, హైదరాబాద్ యూనివర్సిటీ వంటి ప్రముఖ సంస్థలు ఉన్నాయి.

మహీంద్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. యజులు మెదూరి మాట్లాడుతూ, “డిజిటల్ యుగంలో నాయకత్వానికి కేవలం సాంకేతిక పరిజ్ఞానం సరిపోదు. మార్పును అర్థం చేసుకోవడం, ఇప్పటికే ఉన్న ఆలోచనలు మరియు విధానాలను ప్రశ్నించడం, మరింత సంక్లిష్టంగా మారుతున్న పరిస్థితుల్లో సమాచార ఆధారిత నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం అవసరం. పరిశోధనలో కచ్చితత్వం, పరిశ్రమ అనుభవం, విద్యా చర్చలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సంస్థలు, సమాజాన్ని ప్రభావితం చేస్తున్న సవాళ్లను పరిష్కరించేందుకు ప్రామాణ్ 2026 వేదికను ఏర్పాటు చేయడం మహీంద్రా యూనివర్సిటీ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది” అని అన్నారు.

రెండు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో పరిశోధన ఆధారిత వర్క్‌షాప్‌లతో పాటు కీనోట్ ప్రసంగాలు, ఎడిటర్స్ ప్యానెల్, పరిశోధనా ప్రదర్శనలు, పరిశ్రమ--విద్యా రంగ చర్చలు నిర్వహించారు. కాన్ఫరెన్స్‌కు ముందు నిర్వహించిన వర్క్‌షాప్‌లలో రీసెర్చ్ గ్యాప్ గుర్తింపు, గ్రౌండెడ్ థియరీ, కేస్ రీసెర్చ్, క్వాంటిటేటివ్ రీసెర్చ్ డిజైన్, బిగ్ డేటా అనలిటిక్స్ వంటి అంశాలపై శిక్షణ అందించారు. పరిశోధన నాణ్యతను, పద్ధతిశాస్త్రపరమైన కచ్చితత్వాన్ని మెరుగుపరుచుకునేందుకు ఈ వర్క్‌షాప్‌లు పరిశోధకులకు ఆచరణాత్మక అవగాహన కల్పించాయి.

మహీంద్రా యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ డా. అనాది శరణ్ పాండే మాట్లాడుతూ, “డిజిటల్ యుగంలో మేనేజ్‌మెంట్‌ను పునర్నిర్వచిస్తున్న ప్రశ్నలపై పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు పరస్పరం చర్చించుకునేందుకు ప్రామాణ్ 2026 ఒక అర్థవంతమైన వేదికను సృష్టించింది. సదస్సులో ప్రదర్శించిన పరిశోధనల నాణ్యత, వైవిధ్యం బలమైన పరిశోధనా పద్ధతులు, వివిధ విభాగాల మధ్య ఆలోచనా విధానం, పరిశ్రమ--విద్యా రంగాల మధ్య మరింత సన్నిహిత సహకారం ఎంత ముఖ్యమో తెలియజేశాయి. ప్రామాణ్ ద్వారా ఏర్పడే చర్చలు, భాగస్వామ్యాలు మరింత బలమైన, ప్రస్తుత అవసరాలకు అనుగుణమైన మేనేజ్‌మెంట్ పరిశోధనకు దోహదపడతాయని ఆశిస్తున్నాం” అని తెలిపారు.

ఈ సదస్సులో ఈ ఎస్ సినిమా పి బిజినెస్ స్కూల్‌లో స్ట్రాటజీ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ దేవిడే సోలా ప్రారంభ ప్రసంగం అందించారు. వర్క్‌డే ఇండియా అధ్యక్షుడు సునీల్ జోస్ కీనోట్ ప్రసంగం చేశారు. డిజిటల్ యుగంలో చోటుచేసుకుంటున్న పరివర్తనలకు సంబంధించి వీరిద్దరూ ప్రపంచ స్థాయి దృక్పథాన్ని అందించారు.

‘లీడింగ్ ఇన్ ది డిజిగల్ ఏజ్‌ాస్త్రవ: జుఀఅశీటీఖుశ్రీ్రావతీ-ంజూవష్‌అజవం ాఏతీశీంం మీఖుఖుస్త్రవఎవత్ ఐఅంఎఱ-జుశ్రీఅఅవం’ అనే అంశంపై నిర్వహించిన ఎడిటర్స్ ప్యానెల్‌లో ప్రముఖ జర్నల్స్‌కు చెందిన సీనియర్ ఎడిటర్లు పాల్గొని, మారుతున్న పరిశోధనా ప్రాధాన్యతలు, పద్ధతులు, డిజిటల్‌గా అనుసంధానమైన వాతావరణంలో లీడర్‌షిప్ పరిశోధన మారుతున్న తీరుపై చర్చించారు. ముఖ్యంగా యువ పరిశోధకులు ఉన్నత ప్రమాణాలతో కూడిన పరిశోధనలు నిర్వహించేందుకు అవసరమైన మార్గదర్శకాలను అందించడమే ఈ సెషన్ ప్రధాన ఉద్దేశం.

“హముఐఅఅస్త్ర అల్ ష్ట్రవ ఐఅస్త్రఖుశ్రీ ాస్త్రవ: జుఀఅశీటీఖుశ్రీ ్రావతీంజూవష్‌అజవం ాఏతీశీంం మీఖుఖుస్త్రవఎవత్ ఐఅంఎఱ-జుశ్రీఅఅవం” అంశంపై జరిగిన ఎడిటర్స్ ప్యానెల్‌లో మహీంద్రా యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ డీన్ డా. ప్రదీప్ రాచర్ల, యూనివర్సిటీ ఆఫ్ డెలావేర్‌లో మార్కెటింగ్ ప్రొఫెసర్ ఎమెరిటస్ డా. అజయ్ కె. మన్‌రాయ్, ××వీ బెంగళూరుకు చెందిన ప్రొఫెసర్ డా. సుశాంత కుమార్ మిశ్రా, ఖీ=జు స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్ డా. సచిన్ కుమార్ మంగళ, ×ఖీవీ= గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ బిజినెస్ మాజీ డీన్ డా. జి. బాలసుబ్రహ్మణియన్ పాల్గొన్నారు.

కాన్ఫరెన్స్‌లో భాగంగా ఇండస్ట్రీ--అకాడెమియా ప్యానెల్ కూడా నిర్వహించారు. పరిశ్రమ, విద్యా రంగాలను ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ ప్యానెల్ ప్రధాన లక్ష్యం. ఈ చర్చలో టెక్ మహీంద్రా గ్లోబల్ హెడ్--బిజినెస్ ఎ= శ్రీ వినయ్ అగర్వాల్, రియల్‌పేజ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఐజాక్ రాజ్‌కుమార్, ఐదీూ టెక్ మేనేజింగ్ డైరెక్టర్ ఉ జజుూ శ్రీ మనీష్ సెహగల్, చార్లెస్ ష్వాబ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సుబ్బా పెరెపా, ు-ఎబఎ వైస్ ప్రెసిడెంట్ శ్రీ సుధాన్షు చతుర్వేది, టెక్ మహీంద్రా హెడ్--ఎ= షేర్డ్ సర్వీసెస్ సెంటర్ శ్రీ తరుణ్ కుమార్ పాల్గొన్నారు. సభలోని పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు చురుకుగా పాల్గొనడంతో ఈ చర్చ ఆలోచనాత్మకంగా, ఉత్సాహభరితంగా సాగింది.

ఈ సదస్సు ద్వారా కన్స్యూమర్ బిహేవియర్ అండ్ మార్కెటింగ్, డేటా సైన్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఫైనాన్స్ అండ్ ఎకనామిక్స్, ఎమర్జింగ్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్, ఆర్గనైజేషనల్ బిహేవియర్, స్ట్రాటజీ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, సస్టైనబిలిటీ అండ్ పబ్లిక్ పాలసీ వంటి విభిన్న రంగాల్లో అంతర్‌శాఖ పరిశోధనలకు వేదిక లభించింది.

పరిశోధన ప్రచురణకు కూడా కాన్ఫరెన్స్ ప్రాధాన్యతనిచ్చింది. ఇందులో భాగంగా ××వీదీ మీఖుఖుస్త్రవఎవత్ =వజఅవఓకు అనుబంధంగా ప్రత్యేక సంచికలో పరిశోధనలను ప్రచురించే అవకాశంతో పాటు, భాగస్వామ్యంగా ఉన్న ఆరు జర్నల్స్‌లో వేగవంతమైన సమీక్షా ప్రక్రియకు అవకాశాలు కల్పించారు. వివిధ విభాగాల్లో విశిష్ట పరిశోధనా కృషిని గుర్తిస్తూ బెస్ట్ పేపర్, బెస్ట్ పోస్టర్ అవార్డులను ప్రదానం చేయడంతో సదస్సు ముగిసింది

పాలకుర్తి తహసీల్దార్‌ను సస్పెండ్ చేయాలి కలెక్టరేట్ ఎదుట బాధితు రాలి ధర్నా. కలెక్టర్‌కు వినతిపత్రం



బతికున్న మహిళను ప్రభుత్వ రెవెన్యూ రికార్డుల్లో మృతురాలిగా నమోదు చేసి, నకిలీ ధ్రువపత్రాలు, ఫోర్జరీ రికార్డుల ఆధారంగా ఆమెకు చెందిన భూమిని ఇతరుల పేర్లకు బదలాయించిన వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ బాధితురాలు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన అనంతరం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. “రికార్డుల్లో చనిపోయినట్లు చూపించారు.. కానీ నేను బతికే ఉన్నాను. నా భూమిని నా పేరుపై తిరిగి నమోదు చేయండి” అంటూ బాధితురాలు ఇస్లావత్ సుజాత ఆవేదన వ్యక్తం చేశారు. తన భూమిని అక్రమంగా ఇతరుల పేర్లకు బదలాయించేందుకు సహకరించిన పాలకుర్తి తహసీల్దార్‌తో పాటు సంబంధిత అధికారులు, సిబ్బందిపై క్రిమినల్, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మెరుగు చందర్‌యాదవ్ మాట్లాడుతూ.. పాలకుర్తి మండలం భీమానాయక్ తండాకు చెందిన ఇస్లావత్ సుజాతకు సర్వే నంబర్ 111లో ప్రభుత్వం 24 గుంటల భూమిని కేటాయించిందన్నారు. అయితే, సుజాత బతికే ఉన్నప్పటికీ ఆమె 2006లోనే మృతి చెందినట్లు రికార్డుల్లో చూపించి, నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి భూమిని ఇతరుల పేర్లకు బదలాయించారన్నారు. సుజాత 2006లోనే మృతి చెందినట్లు రికార్డుల్లో నమోదు చేసి ఉంటే, ఆ తర్వాత జరిగిన భూ బదలాయింపు, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో డిజిటల్ పాస్‌బుక్, ఆధార్ వంటి గుర్తింపు వివరాలు ఎలా ఉపయోగించబడ్డాయో అధికారులు స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వయస్సు, కుటుంబ సభ్యుల వివరాల్లో మార్పులు చేశారా? మృతుల పేర్లతో రికార్డులు సృష్టించారా? ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, డెత్ సర్టిఫికెట్ల జారీ ప్రక్రియలో అక్రమాలు జరిగాయా? అనే అంశాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని కోరారు. ఈ వ్యవహారంలో వాస్తవాలు వెలుగులోకి రావాలంటే సంబంధిత రెవెన్యూ రికార్డులు, కంప్యూటర్ డేటా, అధికారుల లాగిన్ వివరాలు, ఆడిట్ లాగ్స్, సర్వర్ లాగ్స్‌ను భద్రపరచాలని చందర్‌యాదవ్ కోరారు.

40 కోట్ల టెండర్ కు రెండున్నర కోట్ల అమ్యామ్యాలు...

హైదరాబాద్, ఆగస్టు 31, (న్యూస్ పల్స్)వడ్డించేవాడు మనవాడు అయితే బంతిలో ఎక్కడ కూర్చున్న పర్వాలేదు. ఈ సామెతను గడిచిన కొన్ని సంవత్సరాలుగా మహిళ ఐఏఎస్ అధికారి నిజం చేసి చూపిస్తున్నారు. చూపించడమే కాదు దర్జాగా కోట్లను తన ఖాతాలో వేసుకుంటున్నారు. ఇదంతా కూడా వాట్సప్ కాల్ ద్వారా ఆమె చేసి చూపిస్తున్నారు.గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆ శాఖలో ఆ మహిళా అధికారి కీలకంగా ఉండేవారు. గతంలో ఆమె తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా పేరుపొందిన జిల్లాకు కలెక్టర్ గా వ్యవహరించారు. ఆ తర్వాత ఆమె ఒక శాఖలో కీలక అధికారిగా పనిచేస్తున్నారు. ఈ శాఖలో రకరకాల అభివృద్ధి పనులు జరుగుతూ ఉంటాయి. గతంలో గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక సంస్థకు ఆమె కాంట్రాక్టు కట్టబెట్టారు. ఏకంగా 40 కోట్ల టెండర్ ఆ సంస్థకు అందే విధంగా చూశారు. అప్పటినుంచి ఆ సంస్థ ఆధిపతులకు.. ఆ మహిళ ఐఏఎస్ అధికారికి ఫెవికాల్ సంబంధం ఏర్పడింది. ఆ అధికారికి.. కంపెనీకి మధ్య వ్యవహారాలు చక్కబెట్టడానికి ఒక ఏడి స్థాయి అధికారి పనిచేసేవారు. గులాబి పార్టీ.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ.. అధికారంలో ఎవరు ఉన్నా సరే ఆ శాఖకు సంబంధించిన కాంట్రాక్ట్ మొత్తం ఆ కంపెనీకి దక్కుతుంది. పైగా ఎటువంటి నిబంధనలు పాటించే అవకాశం లేకుండానే ఆ మహిళా అధికారి ఆ సంస్థకు టెండర్ దక్కే విధంగా చూస్తుంటారు.ప్రభుత్వ మారినప్పటికీ.. అధికారులు మారినప్పటికీ ఆ మహిళ ఐఏఎస్ అధికారి మాత్రం ఆ శాఖలోనే ఉంటారు. పైగా ఆ కంపెనీకి మాత్రమే కాంట్రాక్ట్ దక్కే విధంగా చూస్తుంటారు. ఇలా కాంట్రాక్ట్ దక్కేలా చూసినందుకు ఆ కంపెనీ ఆ మహిళా అధికారికి ఏకంగా 2.5 కోట్లు చెల్లించినట్టు తెలుస్తోంది. రెండు విడతలుగా అది కూడా నగదు రూపంలో ఆ మహిళ అధికారికి ఆ కంపెనీ నిర్వాహకులు ఇచ్చినట్టు సమాచారం. అయితే ఇదంతా కూడా కేవలం వాట్సాప్ కాల్ ద్వారా జరిగిపోవడం మరింత విశేషం. ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ. ఆ మహిళా అధికారి ఆ శాఖలో ఉంటుంటారు. ఆమెను బదిలీ చేసే సాహసం ఏ ప్రభుత్వం కూడా చేయదు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అవినీతిని రూపుమాపడానికి ప్రయత్నాలు చేస్తోంది. అవినీతి అధికారులను అరెస్ట్ చేయిస్తుంది. వారి ఆస్తులను బయటపెడుతున్నది. అక్రమంగా సంపాదించిన ఆస్తులను స్వాధీనం చేసుకుంటున్నది. అయినప్పటికీ ఇటువంటి మహిళా అధికారులు ఏమాత్రం భయం లేకుండా సంపాదిస్తున్నారు అంటే వారి వెనుక బలమైన అండ ఉందని అర్థం. మరి ఇటువంటి అండలను ఏ విధంగా తొలగిస్తారు.. అవినీతి అధికారులను ఏ విధంగా శిక్షిస్తారు అనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించుకోవాలని విశ్లేషకులు అంటున్నారు.

బాలికపై ఎమ్మెల్సీ దారుణం...

బేగ్ పై చర్యకు బిగిన ఎంఐఎం పార్టీ

హైదరాబాద్, ఆగస్టు 31, (న్యూస్ పల్స్)ఇటీవల హిజాబ్ గురించి ఒక కోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చింది. దానిపై ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ స్పందించారు.. ఇది మా గౌరవంతో కోర్టు ఆట ఆడుకోవడమేనని స్పష్టం చేశారు. కోర్టు తీర్పును తాము అంగీకరించబోమని వివరించారు. ఆడవాళ్ళ పట్ల గౌరవంగా ఉండాలని నీతి సూక్తులు చెప్పారు.పైకి ఎన్ని గొప్ప మాటలు చెప్పినప్పటికీ ఓవైసీ పార్టీలో ఆడవాళ్లపై జరుగుతున్న ఆకృత్యాలు వెలుగులోకి వస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. చివరికి ఆ పార్టీకి సంబంధించిన ఒక ఎమ్మెల్సీ ఒక బాలిక మీద వ్యవహరించిన తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉంది. ఈ ఘటన వెలుగులోకి రావడంతో అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. ఎంఐఎంలో ఎమ్మెల్సీగా కొనసాగుతున్న మీర్జా రహమత్ బేగ్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు.. అత్తాపూర్ ప్రాంతంలో బేగ్ ఓ బాలిక మీద చేయకూడని పనిచేస్తుండగా కొందరు యువకులు పట్టుకున్నారు. తీవ్రంగా కొట్టారు. వీడియోలు కూడా తీశారు. ఈ విషయం ఓవైసీకి ముందే తెలుసని.. అందువల్లనే బేగ్ ను ఉమ్రా పంపించారు. వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యేసరికి ఎటువంటి కారణం చూపించకుండానే సస్పెండ్ చేశారు.. మీర్జా రహమత్ బేగ్ పై సస్పెన్షన్ పై ఓల్డ్ సిటీ జర్నలిస్టులు స్పందిస్తున్నారు. అందులో ప్రధానంగా ఓల్డ్ సిటీ జర్నలిస్టు సయ్యద్ అలీ కీలక వ్యాఖ్యలు చేశారు.." ఓవైసీ ఎటువంటి కారణం చూపించకుండానే తన పార్టీ ఎమ్మెల్సీని సస్పెండ్ చేశారు. దీని వెనక ఒక బలమైన కారణం ఉంది. ఆ ఎమ్మెల్సీ దారుణం చేశాడు. అందువల్లే ఓవైసీ సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. నీతి వాక్యాలు పైకి చెబుతారు. లోపల మాత్రం ఇటువంటి వ్యవహారాలకు పాల్పడుతుంటారని" సయ్యద్ సబ్దర్ అలీ వివరించారు.రహమత్ బేగ్ ను ఎంఐఎం పార్టీ బహిష్కరించింది. వెంటనే శాసనమండలి చైర్మన్ కు తన రాజీనామా సమర్పించాలని ఎంఐఎం జాయింట్ సెక్రెటరీ అన్వర్ ఆదేశాలు జారీ చేశారు. అయితే ఈ ఎమ్మెల్సీ అకృత్యాల గురించి హైదరాబాద్ సిటీ మొత్తం తెలియాలని.. అతడిని ఎంఐఎం నుంచి ఎందుకు బహిష్కరించారో ఓవైసీ తన నోటి ద్వారా చెప్పాలని.. ఈ కేసులో ఎంఐఎం ఎమ్మెల్యే.. ఎంఐఎం కార్పొరేటర్ కూడా ఉన్నారని.. తన వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని.. ఓవైసీ ఏమో హిజాబ్ గురించి చెబుతుంటారని.. ఆడవాళ్ళతో గౌరవంగా ఉండాలని అంటారని.. వాళ్లేమో ఇలా ఆడవాళ్ళ మీద అసభ్యంగా ప్రవర్తిస్తుంటారని.. నా దగ్గర మొత్తం ఆధారాలు ఉన్నాయని.. ముందు ఉంచుతానని.. ఆడవాళ్ళ మీద వాళ్ళ పార్టీ నాయకులు చేస్తున్న అకృత్యాలను ఆయన చెప్పాలని హెచ్ ఓవైసీ నాయకుడు సల్మాన్ ఖాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తద్వారా ఈ పరిణామం ఎక్కడిదాకా దారి తీస్తుందో చూడాల్సి ఉంది. అయితే దీనిపై ఇప్పటివరకు పోలీసులకు ఎటువంటి ఫిర్యాదు రాలేదు. ఒకవేళ కోర్టు సుమోటోగా తీసుకొని ఈ కేసును గనుక విచారణకు తీసుకుంటే.. అప్పుడు ఎంఐఎం ఎమ్మెల్సీ మీద కోర్టు ఆదేశాల మేరకు చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

కళాశాల హాస్టల్స్ కు శంకుస్థాపన

హుస్నాబాద్,హుస్నాబాద్ ఉమ్మాపూర్ లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల బాలుర ,బాలికల హాస్టల్స్ నూతన భవనాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేసారు. ఒక్కో హాస్టల్ కి 7.28 కోట్ల రూపాయల చొప్పున మొత్తం 14.56 కోట్ల రూపాయల వ్యయంతో హుస్నాబాద్ శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ బాలుర ఉ బాలికల హాస్టల్ కి శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మీ, వీసీ ఉమేష్ కుమార్ , రిజిస్టార్ , ప్రిన్సిపల్ , క్లస్టిలర్ లు , మార్కెట్ కమిటీ చైర్మన్ లు , సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

కొండా, కోమటిరెడ్డికి గులాబీ భరోసా



హైదరాబాద్ ఆగస్టు 31, (న్యూస్ పల్స్)రేవంత్ రెడ్డి వచ్చేదాకా కాంగ్రెస్ పార్టీ సరైన సవాల్ కెసిఆర్ కు విసర లేకపోయింది. కెసిఆర్ కొడుతుంటే పడింది. కెసిఆర్ తిడుతుంటే పడింది. కెసిఆర్ తొక్కుతుంటే పాతాళం దాకా వెళ్ళిపోయింది. అంతేతప్ప కేసీఆర్ కు కౌంటర్ ఇచ్చే సాహసం కాంగ్రెస్ పార్టీ చేయలేకపోయింది.తెలంగాణ ఇచ్చినప్పటికీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో రెండు పర్యాయాలు అధికారంలోకి రాలేకపోయింది అంటే ఆ పార్టీలో నాయకత్వ లోపం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. చివరికి రేవంత్ రెడ్డి వచ్చేదాకా కాంగ్రెస్ పార్టీలో నిస్తేజం అలానే ఉందంటే.. ఆ పార్టీలో నాయకత్వం ఎంత దారుణంగా ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడిగా వచ్చిన తర్వాత ఒకసారిగా పార్టీ పరిస్థితి మారిపోయింది. కెసిఆర్ కు సవాల్ కాదు.. కెసిఆర్ పీఠాన్ని పక్కకు జరిపి చూపించాడు రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డికి బయట పల్లకి మోత ఉన్నప్పటికీ.. ఇంట్లో మాత్రం ఈగల మోత ఉంది. అదే అతడికి ఇప్పుడు ఇబ్బందికరంగా మారింది.మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి తరఫున కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పోటీ చేసినప్పుడు ఆయనకు వ్యతిరేకంగా గులాబీ మీడియా బీభత్సంగా కథనాలు ప్రసారం చేసింది. కేవలం బొగ్గు కాంట్రాక్టు కోసమే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బిజెపిలో చేరారని ఆరోపణలు చేసింది. ఆ విషయాన్ని ఎన్నికలకు ముందు విపరీతంగా ప్రచారం చేసింది. తద్వారా మునుగోడు ఉప ఎన్నికల్లో గులాబీ పార్టీ కమ్యూనిస్టుల సహాయంతో విజయం సాధించింది.నాడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వ్యతిరేకంగా రాసిన నమస్తే తెలంగాణ..



వ్యతిరేకంగా వార్తలు ప్రసారం చేసిన టీ న్యూస్ కు ఇప్పుడు హఠాత్తుగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గొప్పవాడిగా మారిపోయాడు. ఆ పత్రికలో.. ఆ చానల్లో రాజగోపాల్ రెడ్డికి విపరీతమైన ప్రయారిటీ లభిస్తుంది. దీనికి ప్రధాన కారణం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని అతడు పరోక్షంగా విమర్శిస్తూ ఉండడమే.. అందువల్లే ఆ పత్రికకు రాజగోపాల్ రెడ్డి ఇప్పుడు అత్యంత ఆప్తుడిగా మారిపోయాడు. నమస్తే తెలంగాణ అంటే.. టీ న్యూస్ అంటే మరి ఏదో కాదు.. అవి పరోక్షంగా కేసీఆర్ మానస పుత్రికలు. కెసిఆర్ మానస పుత్రికల లాంటి మీడియాలో వార్తలు వచ్చాయంటే.. కచ్చితంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కేసీఆర్ కు ఇప్పుడు అత్యంత ఆప్తుడు.ఆమధ్య సినీ నటుడు నాగార్జున పెద్ద కుమారుడు నాగచైతన్య విడాకుల విషయంలో కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఆ వ్యాఖ్యలకు గులాబీ మీడియా విపరీతమైన ప్రయారిటీ ఇచ్చింది. సురేఖ పై తీవ్రస్థాయిలో విమర్శలు చేసుకుంటూ కథనాలను పబ్లిష్ చేసింది. చివరికి కేటీఆర్ కూడా సురేఖ తీరును తీవ్రంగా తప్పుపట్టారు. సురేఖ కుమార్తె ఇటీవల ముఖ్యమంత్రి మీద విమర్శలు చేయడంతో హఠాత్తుగా గులాబీ మీడియాకు కొండా సురేఖ బీసీ నాయకురాలుగా కనిపిస్తోంది. బీసీ నాయకురాలి మీద కుట్ర అంటూ వార్తలను పబ్లిష్ చేస్తోంది. ద్వంద్వ ప్రమాణాల గులాబీ పాత్రికేయాన్ని బయటపడుతోంది. ఇంత జరుగుతున్నప్పటికీ గులాబీ పార్టీ మీడియా సెల్ఫ్ కుక్ డ్ వార్తల మీద కాంగ్రెస్ శ్రేణులు కౌంటర్ ఇవ్వకపోవడం నిజంగా ఆ పార్టీ భావ దారిద్ర్యం..

మీడియా మొఘల్ కి కష్టాలు...

ముంబై, ఆగస్టు 31, (న్యూస్ పల్స్)జీ, ఎస్సెల్ గ్రూప్ సంస్థల ఫౌండర్ సుభాష్ చంద్ర దివాలా తీశారు. తన వద్ద రూపాయి కూడా లేదని అంటున్నారు. ఆయన సాధారణ బిజినెస్ మెన్ కాదు. మరి ఎలా దివాలా తీశారు..? భారతీయ బిజినెస్ ప్రపంచంలో సుభాష్ చంద్ర ప్రయాణం ఒక అద్భుతమైన రోలర్‌కోస్టర్ రైడ్ లాంటిది. 1969లో 17 ఏళ్ల వయసులో కుటుంబం ఎదుర్కొన్న రూ. 3.5 లక్షల అప్పుల భారంతో చదువు ఆపేసిన ఆయన, శూన్యం నుంచి వేల కోట్ల సామ్రాజ్యాన్ని నిర్మించారు. 1992లో దూరదర్శన్ మాత్రమే ఉన్న కాలంలో, భారతదేశంలోనే మొట్టమొదటి ప్రైవేట్ శాటిలైట్ ఛానెల్ జీ టీవీ ను ప్రారంభించి భారత మీడియా మొఘల్ గా అవతరించారు. ఎస్సెల్ ప్యాకేజింగ్, ఎస్సెల్ వరల్డ్ అమ్యూజ్‌మెంట్ పార్క్ , జీ మీడియా ద్వారా ఆయన బహుముఖ వ్యాపార సామ్రాజ్యాన్ని స్థాపించారు.అయితే, ఆయన సాధించిన అపారమైన విజయం వెనుక అపరిమితమైన అప్పులు అనే బిజినెస్ ప్రమాదం పొంచి ఉండిపోయింది. మీడియా రంగంలో విజయం సాధించిన తర్వాత, సుభాష్ చంద్ర తన వ్యాపారాన్ని మౌలిక సదుపాయాల , ఇన్‌ఫ్రా ప్రాజెక్టులు, సోలార్ పవర్, రోడ్లు, డిష్ టీవీ విస్తరణ , డిజిటల్ నెట్‌వర్క్‌ల వైపు విస్తరించారు. ఎస్సెల్ గ్రూప్ ద్వారా భారీఎన్నా ప్రాజెక్టుల కోసం బ్యాంకుల నుంచి, మ్యూచువల్ ఫండ్స్ నుంచి వేల కోట్ల రూపాయల రుణాలు తీసుకున్నారు.ఈ అప్పులే ఆయన సామ్రాజ్యానికి మొదటి గొడ్డలిపెట్టుగా మారాయి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ , సోలార్ ప్రాజెక్టులలో అనుకున్నంత ఆదాయం రాకపోవడం, ఊహించని రీతిలో ప్రాజెక్టులు ఆలస్యం కావడం వల్ల గ్రూప్ తీవ్ర నగదు కొరత లో కూరుకుపోయింది. ప్రాజెక్టుల నుంచి వచ్చే రాబడితో అప్పుల వడ్డీలు కూడా కట్టలేని పరిస్థితి ఏర్పడింది. దీనికి తోడు, తాను తీసుకున్న రుణాలకు సుభాష్ చంద్ర తన సొంత జీ ఎంటర్‌టైన్‌మెంట్ షేర్లను ఈక్యూటీగా తాకట్టు పెట్టడం అతిపెద్ద వ్యూహాత్మక పొరపాటైందిఅప్పులు తీర్చలేకపోవడంతో 2019 నుంచి రుణదాతలు తాకట్టులో ఉన్న జీ టీవీ షేర్లను విక్రయించడం ప్రారంభించారు. దీంతో ఎస్సెల్ గ్రూప్ తన ప్రధాన వ్యాపారమైన జీ టీవీలో మెజారిటీ వాటాను కోల్పోవలసి వచ్చింది. వందల కోట్ల అప్పులు తీర్చేందుకు ఆయన డిష్ టీవీ, పవర్ ప్లాంట్లు, మీడియా వాటాలను విక్రయించాల్సి వచ్చింది. అయినప్పటికీ, దాదాపు రూ. 22,000 కోట్లకు పైగా రుణాలకు సంబంధించి వ్యక్తిగత పూచీకత్తులు ఇవ్వడంతో నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్ లో ఆయనపై వ్యక్తిగత దివాలా ప్రక్రియలు ప్రారంభమయ్యాయి. సొంత వ్యాపారాలు మినహా ఇతర ప్రమాదకర రంగాల్లోకి అప్పులతో అడుగుపెట్టడం, వ్యక్తిగత పూచీకత్తులతో షేర్లను తాకట్టు పెట్టడం ఏ స్థాయిలో ఉన్న వ్యాపారవేత్తనైనా ఎలా కోలుకోలేని దెబ్బతీస్తుందనే దానికి సుభాష్ చంద్ర ప్రయాణం ఒక నిదర్శనం.

ఇండియా, చైనా రష్యా.....

ముంబై, ఆగస్టు 31, (న్యూస్ పల్స్)ఇండియా అంటే చాలు చైనా తన కళ్ళల్లో నిప్పులు పోసుకుంటుంది. మన సరిహద్దులను ఆక్రమిస్తూ ఉంటుంది. మన దేశ సైనికుల మీద నిబంధనలు అతిక్రమించి దాడులకు ఉసిగొలుపుతూ ఉంటుంది.. అటువంటి చైనా ఒక్కసారిగా మన మాట విని తన ఆర్మీని వెనక్కి తీసుకుందిచైనా దేశంలో ఇద్దరు ఉన్నత స్థాయి అధికారులను అక్కడి ప్రభుత్వం తొలగించింది. దీని వెనక భౌగోళికమైన రాజకీయ కారణాలు ఉన్నాయి. చైనా దేశంలో అత్యున్నత సైనిక కమాండ్ బాడీ అయిన సెంట్రల్ మిలిటరీ కమిషన్ నుంచి గ్యాంగ్ యుగాజియా.. లియో జనీల్ అనే ఇద్దరు సీనియర్ జనరల్స్ ను తొలగించింది. చైనాలో కొంతమంది అవినీతిపరులైన అధికారులు అమెరికా ప్రేరేపిత కుట్రలో భాగంగా భారత్, చైనా, భారత్ పాకిస్తాన్ మధ్య విభేదాలను సృష్టించాలని ప్రయత్నించారు. రష్యా, ఉక్రెయిన్, ఇరాన్ వంటి అంతర్జాతీయ సంక్షోభాల నుంచి ప్రపంచదృష్టిని మళ్లించడానికి ఈ ప్రయత్నం జరిగింది.. ఈ పరిణామాలను జాగ్రత్తగా పరిశీలించిన భారత్ వెంటనే అప్రమత్తమైంది.. భారత జాతీయ భద్రత సలహాదారు అజిత్ దోవల్ చైనాలో.. భారత విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ రష్యాలో పర్యటించారు. మన దేశానికి వ్యతిరేకంగా జరుగుతున్న కుట్రలను పకడ్బందీ ఆధారాలతో ఆయా దేశాల నాయకత్వాలకు వివరించారు. దీనివల్ల చైనా వాస్తవ పరిస్థితి తెలుసుకుని.. సైనిక అధికారులను విధుల నుంచి తొలగించింది. చైనా అధ్యక్షుడు తన సొంత మార్గాల ద్వారా ఈ విషయాలను దృవీకరించుకున్నారు. ఆ తర్వాత ఆ అధికారులను తొలగించారు.. అంతేకాదు భారత సరిహద్దుల్లో మోహరించిన చైనా ఆర్మీని వెనక్కి పంపించారు.కొద్దిరోజులుగా భారత సరిహద్దులో చైనా తన ఆర్మీని మోహరించింది. వారి కదలికలను పెంచింది. ఇది మన దేశ ప్రభుత్వానికి ఇంటలిజెన్స్ వర్గాల ద్వారా తెలిసింది. వాస్తవానికి గాల్వన్ లోయలో జరిగిన ఘటన తర్వాత భారత సైన్యం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటున్నది. అలాగాని చైనాతో గిల్లి కజ్జాలు పెట్టుకోవడం లేదు. అయితే చైనా గెలికి వాసన చూసే రకం. పైగా కొంతమంది అవినీతిపరులైన అధికారులు ఆ దేశ ఆర్మీలో ఉండడంతో.. భారతదేశాన్ని కవ్వించే విధంగా చేస్తున్నారు. ఇది మన దేశ ఇంటెలిజెన్స్ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది. దీని వెనుక ఏదో కుట్ర దాగి ఉందని గుర్తించి లోతుగా తవ్వడం మొదలుపెట్టింది. దీని వెనక అమెరికా అమెరికా ఉన్నట్టు గుర్తించి.. ఈ విషయాలను చైనా.. ఇతర దేశాల దృష్టికి తీసుకెళ్ళింది. దీంతో అమెరికా అసలు రంగు బయటపడింది. మరి దీనిపై అమెరికా ఏవిధంగా చర్యలు తీసుకుంటుంది.. అమెరికా ప్రభుత్వ పెద్దల ఆదేశాలతోనే జరిగిందా.. లేకుంటే ఎవరైనా అధికారుల అత్యుత్సాహం వల్ల జరిగిందా అనేది విచారణలో తేలుతుందని తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ చైనాతో జరగబోయే ముప్పును ముందుగానే ఊహించిన భారత్.. దానికి పరిష్కార మార్గాన్ని అన్వేషించింది. చివరికి అమెరికా కంటిని అమెరికా చేతితోనే పొడి పించింది. అంతేకాదు సరిహద్దుల్లో భారీగా మోహరించిన చైనా సైనికులను చైనా ప్రభుత్వమే వెనక్కి పంపించే విధంగా చేసింది. మొత్తానికి భారత్ తనకు ఎదురు కాబోతున్న ముప్పును అత్యంత చాకచక్యంగా పరిష్కరించుకుంది.

100 ఎకరాల్లో ఇంటర్నేషనల్ స్టేడియం

హైదరాబాద్, ఆగస్టు 31, (న్యూస్ పల్స్)హైదరాబాద్ క్రీడా రంగంలో మరో భారీ ప్రాజెక్ట్‌కు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. భారత్ ఫ్యూచర్ సిటీలో సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం. ఈ స్టేడియంలో 1.32 లక్షలకుపైగా ప్రేక్షకులు కూర్చునే సామర్థ్యం ఉండేలా ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియంగా ఉన్న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంతో పోటీ పడనుంది.ఈ భారీ స్టేడియాన్ని రంగారెడ్డి జిల్లాలోని ముచ్చెర్ల సమీపంలోని భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. భవిష్యత్తులో హైదరాబాద్‌కు కీలక పట్టణ విస్తరణ కేంద్రంగా మారనున్న ఈ ప్రాంతాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలనే ప్రణాళికల్లో భాగంగా ఈ స్టేడియాన్ని ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. ప్రధాన రహదారి మార్గాలతో అనుసంధానం ఉండేలా ప్రాజెక్ట్‌ను రూపొందించనున్నారు. ముఖ్యంగా ఔటర్ రింగ్ రోడ్ , రీజినల్ రింగ్ రోడ్, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సులభంగా చేరుకునే విధంగా కనెక్టివిటీని అభివృద్ధి చేయాలని యోచిస్తున్నట్లు సమాచారం.స్టేడియం నిర్మాణానికి సంబంధించిన పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రాథమిక సమాచారం ప్రకారం ఈ ఏడాది డిసెంబర్‌లో శంకుస్థాపన చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే తుది తేదీ, నిర్మాణ సంస్థ, పూర్తి ప్రాజెక్ట్ షెడ్యూల్ వంటి అంశాలపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ కోసం తెలంగాణ ప్రభుత్వం భూమిని సమకూర్చనుండగా, భారత క్రికెట్ నియంత్రణ మండలి నిర్మాణం, నిర్వహణకు నిధులు సమకూర్చే ప్రతిపాదన ఉన్నట్లు సమాచారం. ఈ మోడల్‌పై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. క్రికెట్ స్టేడియంతో పాటు భారత్ ఫ్యూచర్ సిటీలో మరిన్ని క్రీడా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. భారీ అంతర్జాతీయ మ్యాచ్‌లు, క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించగల సామర్థ్యంతో స్టేడియం ఏర్పడితే హైదరాబాద్‌కు క్రీడా పర్యాటకం, అంతర్జాతీయ ఈవెంట్ల పరంగా మరింత గుర్తింపు వచ్చే అవకాశం ఉంది.

పాలిటెక్నిక్ విద్యార్థులతో విద్యార్థి సేన ధర్నా

పాత విధానమే కొనసాగాలి...
పాలిటెక్నిక్ విద్యార్థులకు న్యాయం చెయ్యాలి
.జీలో 97 రద్దు చేయాలి.. విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలి.
విద్యార్థి సేన వ్యవస్థాపకుడు టి. కే శివప్రసాద్

రంగారెడ్డి , షాద్‌నగర్ ముఖ్య కూడలిలో విద్యార్థి సేన ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ విద్యార్థులు జీఓ నంబర్ 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థి సేన అధ్యక్షుడు టి.కె. శివ ప్రసాద్ మాట్లాడుతూ.. జీఓ నంబర్ 97 వల్ల పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. మూడు సంవత్సరాల పాటు విద్యార్థులు ఎంతో కష్టపడి సాంకేతిక నైపుణ్యాలను అభ్యసించారని, వారి భవిష్యత్తును దెబ్బతీసే నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు.పాలిటెక్నిక్ విద్యపై ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసినట్లు చెబుతున్నప్పుడు, ఇదే అంశంపై ముందుగానే కమిటీని ఏర్పాటు చేసి విద్యార్థుల అభిప్రాయాలను ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవడం లేదని విమర్శించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విద్యార్థుల భవిష్యత్తుపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే జీఓ నంబర్ 97ను తక్షణమే రద్దు చేయాలని శివకుమార్ డిమాండ్ చేశారు. జీఓను రద్దు చేయకపోతే విద్యార్థి సేన ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి, వారి భవిష్యత్తుకు నష్టం కలగకుండా తగిన నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.

మేడిపల్లిలో నలుగురు దొంగల హల్ చల్

మేడ్చల్,మేడ్చల్ జిల్లా మేడిపల్లి పిఎస్ పరిధిలోని పీర్జాదిగూడ బీపీఎం గ్రీన్వుండ్స్ కాలనీలో అర్ధరాత్రి నలుగురు దొంగలు సంచరించారు. కాలనీలో చాలాసేపు తిరుగుతూ చోరీకి విఫలయత్నం చేశారు. మొదట ఓ ఇంట్లోకి ప్రవేశించిన దొంగలకు అక్కడ ఏమీ లభించకపోవడంతో పక్కనే ఉన్న మరో ఇంట్లోకి గోడ దూకి వెళ్లేందుకు ప్రయత్నించారు. ఇది గమనించిన మహిళ గట్టిగా కేకలు వేయడంతో దొంగలు అక్కడి నుంచి పరారయ్యారు. నలుగురు అనుమానితులు కాలనీలో సంచరిస్తూ చోరీకి యత్నించిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఘటనపై మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించే పనిలో ఉన్నారు.

'రైతులు తమ పంటల వివరాలు నమోదు చేసుకోవాలి'

చండూరు, ఆగస్టు 31 : ప్రభుత్వం సూచించిన వరి విత్తనాలను రైతులు సాగుచేసి ప్రభుత్వం అందజేస్తున్న రూ.500 బోనస్ రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఈఓ పవన్ అన్నారు. చండూరు మండలంలోని బోడంగిపర్తి గ్రామంలో ప్రభుత్వం సూచించిన ఏడు రకాల సన్న వరి సాగు చేసిన రైతులకు ప్రభుత్వం రూ.500 బోనస్ అందిస్తున్న అంశంపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బంగారిగడ్డ క్లస్టర్ ఏఈఓ పవన్ మాట్లాడుతూ.. ఈ వాన కాలంలో బీపీటీ-5204 (సాంబమసూరి), ఆర్ఎన్ఆర్-15048 (తెలంగాణ సోనా), హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, కేఎన్ఎం-1638 (కూనారం సన్నలు), డబ్ల్యూజీఎల్-44 (సిద్ధి), కేఎన్ఎం-7715 వంటి ఏడు సన్న రకాలు సాగు చేసిన రైతులు సెప్టెంబర్ 10వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.ప్రపంచ పటాలు పరిశీలించండిడీలర్ల వద్ద ప్రభుత్వం సూచించిన పై 7 రకాల సన్న వరి విత్తనాలు కొనుగోలు చేసి ఉంటే సంబంధిత డీలర్ ని సంప్రదించి తమ పేరును వెంటనే నమోదు చేయించుకోవాలన్నారు. అలాగే సొంత విత్తనాలు, ఇతర మార్గాల ద్వారా సన్న రకం విత్తనాలు సేకరించి సాగు చేసిన రైతులు సంబంధిత ఏఈఓ దగ్గర నమోదు చేయించుకుని ప్రభుత్వం అందిస్తున్న రూ.500 బోనస్ ను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

ఇంటి వద్దకే బస్సు...

విజయవాడ, ఆగస్టు 31, ప్రయాణికుల కోసం ఏపీఎస్ఆర్టీసీ మరో సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టనుంది. ఇంటి వద్దే పికప్ సౌకర్యం కల్పించే ఆలోచన చేస్తోంది. పదిమందికిపైగా బల్క్ బుకింగ్ చేసుకుంటే వారి ఇంటి వద్దకే బస్సును పంపించే ఆలోచన చేస్తోంది. అయితే దూరప్రాంతాలకు వెళ్లే హైయ్యండ్ బస్సు సర్వీసులలోనే ఈ విధానం అమలు చేయనున్నారు. అది కూడా విజయవాడ నగర పరిధిలో మాత్రమే ఈ విధానం అమలు చేసేందుకు ఏపీఎస్ఆర్టీసీ అధికారులు కసరత్తు చేస్తున్నారు.ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు ఏపీఎస్ఆర్టీసీ ఎప్పటికప్పుడు కొత్త చర్యలు చేపడుతూ వస్తోంది. ప్రయాణికుల ఆదరణ చూరగొనేందుకు కొత్త ప్రణాళికలు అమలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే విజయవాడ రీజియన్ ఆర్టీసీ అధికారులు ఓ సరికొత్త విధానాన్ని అనుసరించనున్నారు. ప్రయాణికుల ఇంటి వద్దకే బస్సు పికప్ సదుపాయాన్ని కల్పించేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. అయితే ఇవి కేవలం కొన్ని బస్సులకే అమలు చేయనున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ అగ్రశ్రేణి బస్సులలో పదిమందికి పైగా ప్రయాణికులు తమ టికెట్లను బల్క్గా బుక్ చేసుకుంటే.. ఆర్టీసీ అధికారులు ఇంటి వద్దకే పికప్ కోసం బస్సును పంపించే ఆలోచన చేస్తున్నారు.మరోవైపు ఏపీఎస్ఆర్టీసీకి చెందిన సూపర్ లగ్జరీ, ఏసీ, స్లీపర్ వంటి బస్సులు దూరప్రాంతాలకు సేవలు అందిస్తుంటాయి. ఈ బస్సులలో ప్రయాణించేందుకు మనమంతా ముందుగానే టికెట్లు బుక్ చేసుకుంటూ ఉంటాయి. అందులో నిర్దేశించిన సమయానికి బస్టాండ్ వద్దకు చేరుకుంటూ ఉంటాం. అయితే లగేజీ ఎక్కువగా ఉన్న సమయంలో బస్సులు ఆగే చోటకు చేరుకోవడం ఒక్కొక్కసారి ఇబ్బందిగా మారుతూ ఉంటుంది. ఇలాంటి ఇబ్బందులకు ఫుల్ స్టాప్ పెట్టేందుకు ఏపీఎస్ఆర్టీసీ అధికారులు ఈ ఇంటి వద్దే బస్ పికప్ ఆలోచన చేస్తున్నారు. ప్రయాణికులు బల్క్గా టికెట్లు బుక్ చేసుకున్న సమయంలో.. వారిని ఇంటి వద్ద నుంచే పికప్ చేసుకునే సౌకర్యం కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు.అయితే రాష్ట్రవ్యాప్తంగా కాకుండా తొలుత ప్రయోగాత్మకంగా విజయవాడ నగర పరిధిలోనే ఈ ఇంటి వద్దే పికప్ విధానాన్ని అమలు చేయాలని ఏపీఎన్ఆర్టీసీ అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగా హైయ్యండ్ శ్రేణిలో ఉన్న అన్ని ఏపీఎస్ఆర్టీసీ బస్సులను ప్రయాణికుల ఇళ్ల వద్దకు పంపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఎవరైతే పదికి పైగా బల్క్గా టికెట్లు బుక్ చేసుకుంటారో ఆ ప్రయాణికులు.. తమ బుకింగ్ సమాచారాన్ని ముందుగా ఆర్టీసీ అధికారులకు తెలియజేయాల్సి ఉంటుంది. ఇక ఈ విధానాన్ని అమలు చేసేందుకు గానూ త్వరలోనే కొత్త వ్యవస్థను అమల్లోకి తెచ్చేందుకు విజయవాడ ఏపీఎస్ఆర్టీసీ అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలు త్వరలోనే పూర్తిగా వెల్లడికానున్నాయి

ఏపీలో స్థానిక ఎన్నికలు..

చంద్రబాబు బాటలో జగన్!

కడప ఆగస్టు 31,వైయస్ జగన్మోహన్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక ప్రకటన చేశారు. ఒకవేళ ఎక్కడైనా ఏకగ్రీవాలు జరిగితే అటువంటి చోట నియోజకవర్గ ఇన్చార్జి లకు టికెట్లు ఇవ్వనని తేల్చి చెప్పారు. కానీ ఈ ప్రకటన వెనుక భారీ వ్యూహం ఉన్నట్లు అర్థం అవుతోంది. కచ్చితంగా ఈ ప్రకటనతో తెలుగుదేశం కూటమి ముందుగానే పావులు కదుపుతుంది. ముందుగా పులివెందుల నియోజకవర్గం పైనే ఫోకస్ పెడుతుంది. గత ఏడాది పులివెందుల జడ్పిటిసి స్థానం ఏ విధంగా పట్టుబట్టి గెలిచిందో.. కచ్చితంగా పులివెందుల మునిసిపాలిటీని సైతం అలాగే కైవసం చేసుకుంటుంది. ప్రత్యక్ష ఎన్నికలు కావడంతో ఒకరు మున్సిపల్ అభ్యర్థిగా వైసీపీ తరఫున బరిలో నిలుస్తారు. కానీ ఆ పార్టీకి కౌన్సిలర్ల అభ్యర్థులు మాత్రం దొరకరు. అంతలా ఉంటుంది టిడిపి వేట అక్కడ. ఇప్పటికే టిడిపి బృందం ఒకటి పులివెందులలో వాలిపోయింది. వారు వార్డుల్లో ఏకగ్రీవాలకు అప్పుడే ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయిపులివెందులలో ఏకగ్రీవాలు జరిగితే మాత్రం జగన్మోహన్ రెడ్డి నుంచి మరో ప్రకటన వచ్చే అవకాశం ఉంది. మున్సిపల్ ఎన్నికల్లో కూటమి ఏకపక్షంగా గెలిచి.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి స్థానం దక్కకపోతే మాత్రం జగన్మోహన్ రెడ్డి కచ్చితంగా డిఫెన్స్ లో పడతారు. అయితే కీలక కూటమి నేతలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో చాలా మున్సిపాలిటీలు ఏకగ్రీవాలు జరుగుతాయి. అది జగన్మోహన్ రెడ్డికి కూడా తెలుసు. ఒకవేళ ఏకగ్రీవాలు జరిగి.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ ఓటమి ఎదురైతే.. జగన్మోహన్ రెడ్డి కచ్చితంగా స్థానిక ఎన్నికలను బహిష్కరిస్తారు. ఇది జరిగే పని అంటూ విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు.2021లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. ఆ సమయంలో ముందుగా పంచాయితీల ఎన్నికలు జరిగాయి. తరువాత మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. కుప్పం నియోజకవర్గంలో అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మొత్తం మోహరించింది. ఎలాగైనా మున్సిపాలిటీ ని కైవసం చేసుకోవాలని చూసింది. అయినా సరే టిడిపి శ్రేణులు ప్రతిఘటించాయి. కానీ ఫలితం లేకపోయింది. పరిమిత వార్డులకే టిడిపి పరిమితం అయింది. అంతకుముందు పంచాయతీ ఎన్నికల్లో సైతం ప్రలోభాలతో, భయపెట్టి మరి వైసీపీ సానుభూతిపరులు గెలిచారు. కేవలం కుప్పం ఫలితాలతో చంద్రబాబు ఆలోచనలో పడ్డారు. అందుకే తరువాత వచ్చిన మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలను బహిష్కరించారు చంద్రబాబు. ఇప్పుడు కూడా మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీకి అదే పరిస్థితి ఎదురైన మరుక్షణం.. తరువాత ఆ రెండు స్థానిక ఎన్నికలను జగన్మోహన్ రెడ్డి బహిష్కరిస్తారు. ఇది ఒక వ్యూహం అని తెలుస్తోంది. స్థానిక ఎన్నికలు బహిష్కరించిన చంద్రబాబు స్ట్రాటజీ అప్పట్లో చాలా విమర్శలకు తావిచ్చింది. కానీ సార్వత్రిక ఎన్నికల నాటికి ఆ ప్రయోగమే ఫలించింది. ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి సైతం అదే ఫార్ములాను అనుసరించనున్నారు.



మూడు మేయర్ సీట్లపై కమలం పార్టీకి పట్టు..

విశాఖపట్టణం, ఆగస్టు 31, ఇటు టీడీపీ. ఇటు జనసేన. కూటమిలోని ఈ రెండు పార్టీలు.. స్థానిక ఎన్నికలపై ఎవరి లెక్కల్లో వారు బిజీగా ఉన్నారు. బీజేపీ కూడా సైలెంట్గా ఉంటూనే పకడ్బందీ ప్లానింగ్స్ చేస్తోందట. కార్పొరేషన్ ఎన్నికల్లో డైరెక్ట్ ఫైట్ను దృష్టిలో పెట్టుకొని వ్యూహాలకు పదును పెడుతోందట కమలం పార్టీ. విశాఖ మేయర్ పీఠంపై బీజేపీ స్పెషల్ ఫోకస్ పెట్టిందట. ఏపీ నగర పాలక సంస్థల్లో గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ అతిపెద్దది. 125 డివిజన్ల డీలిమిటేషన్ ప్రాసెస్ కూడా జరగబోతోంది. విశాఖ జిల్లాతో పాటు అనకాపల్లి జిల్లాలో విస్తరించి ఉంది. అందుకే ఇక్కడ మేయర్ పీఠం అంటే దాదాపు క్యాబినెట్ మంత్రితో సమానం అన్నట్లుగా భావిస్తున్నారు.ఆంధ్ర ప్రదేశ్ వార్తలుఏడాదికి ఐదారు వేల కోట్ల బడ్జెట్ ఉండే గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పీఠం అంటే చాలా పెద్ద పదవి అనే చెప్పొచ్చు. ప్రత్యక్ష ఎన్నికలు జరగబోతుండటంతో తమ పార్టీ అభ్యర్థిని రంగంలోకి దించాలని మూడు పార్టీలు ఆశిస్తున్నాయి. బీజేపీ ఈ మేయర్ పీఠాన్ని తమకు విడిచి పెట్టాలని కోరాలని డిసైడ్ అయిందట.1979లో కాంగ్రెస్ పార్టీతో పోటీపడి మరీ ప్రత్యక్ష ఎన్నికల్లో మేయర్ పీఠాన్ని సొంతం చేసుకుంది బీజేపీ. అప్పుడు జనసంఘ్ రూపంలో ఉన్న బీజేపీ.. తొలిసారి విశాఖ మేయర్ అభ్యర్థిని గెలిపించుకొని హిస్టరీ క్రియేట్ చేసింది. ఇప్పటికీ విశాఖ నగరంలో బీజేపీకి మంచి పట్టు ఉన్నట్లు చెబుతుంటారు. మొన్నటి ఎన్నికల్లో విశాఖ ఎంపీ సీటు బీజేపీకి ఇస్తారని ప్రచారం నడిచింది. కాని పొత్తుల్లో భాగంగా పక్కనున్న అనకాపల్లి స్థానం బీజేపీకి దక్కగా.. అక్కడి నుంచి కమలం పార్టీ ఎంపీ అభ్యర్థిగా సీఎం రమేష్ గెలిచారు. విశాఖ గ్రేటర్ పరిధి అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో కూడా కొంత విస్తరించి ఉంటుంది. దీంతో తమకు గ్రేటర్ పీఠం ఇస్తే ఈజీగా గెలుచుకోవచ్చనే అంచనాల్లో ఉందట కమలం పార్టీ. సేమ్టైమ్ గత ఎన్నికల్లో తమకు విశాఖ ఎంపీ సీటు ఇవ్వకపోవడంతో.. ఇప్పుడు మేయర్ పీఠం అయినా వదిలేయాలని రిక్వెస్ట్ చేస్తున్నారు బీజేపీ నేతలు.విశాఖ మేయర్ సీటుతో పాటు.. విజయవాడ, తిరుపతి నగర పాలక సంస్థలపై కూడా బీజేపీ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. గ్రేటర్ విశాఖ పరిధిలో బీజేపీకి ఓ ఎమ్మెల్యే, మరో ఎంపీ ఉన్నారు. 2014లో కూడా విశాఖ ఎంపీ సీటును బీజేపీ గెలిచింది. దీంతో తమకు పట్టున్న చోట మేయర్ సీటు దక్కించుకొని.. ఇంకా బలం పెంచుకునే ప్లాన్లో ఉన్నారట కమలనాథులు. ఇక గత ఎన్నికల్లో విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సీటును గెలుచుకున్న బీజేపీ.. బెజవాడ మేయర్ సీటుకోసం పట్టుబట్టేందుకు రెడీ అవుతోందట. తిరుపతి మేయర్ స్థానం కూడా తమకే ఇవ్వాలని కోరబోతోందట. కూటమి పెద్దల భేటీలో తమ వాదనను బలంగా వినిపించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. స్టేట్ మొత్తంలో అర్బన్ ఏరియాల్లో తమ ప్రాతినిధ్యాన్ని మరింత పెంచుకోవాలని బీజేపీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ ఛైర్మన్ పదవుల్లో పార్టీకి తగిన ప్రాధాన్యం దక్కేలా సీట్ల సర్దుబాట్లపై దృష్టి పెట్టాలని బీజేపీ డిసైడ్ అయిందట.రాష్ట్రంలో 17 మున్సిపల్ కార్పొరేషన్లు, 88 మున్సిపాలిటీలు, 18 నగర పంచాయతీలు ఉన్నాయి. వీటిలో మేయర్, మున్సిపల్ ఛైర్మన్ పదవుల పంపకంపై ఇప్పటి నుంచే రాజకీయ చర్చలు మొదలైనట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా విశాఖతో పాటు విజయవాడ, తిరుపతి నగరాలు రాజకీయ, ఆర్థిక, ఆధ్యాత్మికంగా కీలకమైనవి కావడంతో ఇక్కడ మేయర్ పీఠాలను దక్కించుకుంటే పార్టీకి సంస్థాగతంగా, రాజకీయంగా మరింత ప్రయోజనం ఉంటుందని బీజేపీ అంచనా వేస్తోందట.పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు, స్థానిక బలాబలాలు వంటి నమీకరణలు మేయర్ అభ్యర్థుల ఎంపికలో కీలకంగా మారే అవకాశం ఉంది. ఉత్తరాంధ్రలో తమకు ఎక్కువ సీట్లు ఇవ్వాలని బీజేపీ నేతలు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీ ఎన్ మాధవ్పై ఒత్తిడి తెస్తున్నారట. అసెంబ్లీ ఎన్నికల్లో సర్దుబాట్ల కోసం ఫాలో అయిన విధానం కాకుండా.. ఇప్పుడు స్థానికంగా పార్టీల బలం, అభ్యర్థుల సామర్థ్యం, వార్డుల వారీగా సమీకరణాలను లెక్కలులోకి తీసుకోవాల్సి ఉంటుంది. విశాఖ, విజయవాడ, తిరుపతి మేయర్ పీఠాల కోసం బీజేపీ పట్టుబడితే.. కూటమిలోని టీడీపీ, జనసేన నుంచి స్పందన ఎలా ఉంటుందో.. కమలం పార్టీ ఆశించినట్లు మేయర్ సీట్లు దక్కుతాయో లేదో చూడాలి మరి.

వైసీపీలో 'సజ్జల-బొత్స' కల్లోలం!



గుంటూరు, ఆగస్టు 31, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై బాంబు వేశారు విజయసాయిరెడ్డి. తనను నమ్మకద్రోహి అంటూ విమర్శించడానికి తట్టుకోలేక 2 పేజీల బహిరంగ లేఖను విడుదల చేశారు. ప్రధానంగా సజ్జల రామకృష్ణారెడ్డిని టార్గెట్ చేసుకున్నారు. ఆయనకంటే ఇంకా నమ్మకద్రోహి ఎవరు ఉంటారు అంటూ.. పార్టీలో తనకు జరిగిన అన్యాయాన్ని, అవమానాలను ఏకరువు పెడుతూ తన ఆవేదనను బయటపెట్టారు. అయితే మధ్యలో ఉత్తరాంధ్రకు చెందిన మాజీ మంత్రి అంటూ పరోక్షంగా బొత్స సత్యనారాయణ ప్రస్తావన తీసుకొచ్చారు. త్వరలో పార్టీ మారబోతున్న ఓ మాజీ మంత్రి అంటూ అభివర్ణించారు. బొత్సతో కలిసి సజ్జల రామకృష్ణారెడ్డి తనపై కుట్ర చేసి.. ఉత్తరాంధ్ర సమన్వయకర్త పదవి నుంచి తొలగించారని చెప్పుకొచ్చారు. అయితే ఇప్పుడు రెండు విషయాల్లో క్లారిటీ ఇచ్చారు విజయసాయిరెడ్డి. సజ్జల రామకృష్ణారెడ్డి టిడిపి కోవర్టుగా పనిచేస్తున్నారని ఒకవైపు.. బొత్స సత్యనారాయణ పార్టీ మారబోతున్నారు అని క్లారిటీ ఇచ్చారు. ఈ రెండు అంశాలు ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆందోళన నింపుతున్నాయి.విజయసాయిరెడ్డి లాజిక్ తో కొట్టారు. నమ్మకద్రోహి అయి ఉంటే నాడు కాంగ్రెస్ పార్టీతో రాజీ పడే వాడినని.. జగన్మోహన్ రెడ్డితో కేసులు పడేవాడిని కాదు అంటూ.. పార్టీ ఏర్పాటుకు ముందు నుంచే తాను జగన్మోహన్ రెడ్డికి నమ్మిన బంటు అని చెప్పే ప్రయత్నం చేశారు. మరోవైపు కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత సజ్జల రామకృష్ణారెడ్డి పై ఒక్క ఛార్జ్ షీట్ దాఖలు కాని విషయాన్ని ప్రస్తావించి.. టిడిపి తో కుమ్మక్కు అయ్యారని చెప్పేందుకు ఇంతకంటే మంచి ఉదాహరణ ఏముంటుందని చెప్పే ప్రయత్నం చేశారు. దానిపై కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఆలోచన మొదలైంది. సజ్జల రామకృష్ణారెడ్డి తీరు వల్ల పార్టీకి డ్యామేజ్ జరుగుతుందనే క్యాడర్ అభిప్రాయానికి మరింత బలం చేకూరింది.మరోవైపు బొత్స సత్యనారాయణ పార్టీ మారే అవకాశం ఉన్నట్లు ఇటీవల ప్రచారం నడిచింది. కుటుంబ అవసరాల రిత్యా ఆయన జనసేనలో చేరుతారన్న టాక్ కూడా ఉంది. కానీ ఇంతవరకు ఆ ప్రచారాన్ని ఖండించలేదు బొత్స. ఇప్పుడు విజయసాయిరెడ్డి ఆ ప్రస్తావన తీసుకొచ్చేసరికి ప్రాథమికంగా ఏదో జరిగిందన్న అనుమానం ఉంది. అయితే బొత్స కు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రాధాన్యత దృష్ట్యా ఆయన పార్టీకి గుడ్ బై చెప్పారని మెజారిటీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిప్రాయపడ్డాయి. ఉత్త ప్రచారం అని తేల్చేసాయి. కానీ ఇప్పుడు విజయసాయిరెడ్డి బొత్స విషయంలో బాంబు పేల్చారు. ఆయన పార్టీ మారబోతున్నట్లు ప్రస్తావన తీసుకొచ్చారు. ఒకవైపు సజ్జల టిడిపి కోవర్టుగా పనిచేస్తున్నారని ఒకవైపు.. బొత్స పార్టీ మారబోతున్నారన్న విషయం ఒక వైపు.. వైసీపీలో కల్లోలం రేపుతోంది.సోనియా గాంధీని ఎదిరించి పార్టీ పెట్టిన తర్వాత.. వైయస్ జగన్మోహన్ రెడ్డికి అన్ని తనై నడిపించారు విజయసాయిరెడ్డి. జగన్ కంపెనీలలోకి ప్రవహించిన పెట్టుబడులు.. ఆయన స్థాపించిన సంస్థలు.. సంపాదించిన ఆస్తులు.. వీటన్నిటిని పర్యవేక్షించారు విజయసాయిరెడ్డి. అప్పట్లో కేంద్ర దర్యాప్తు సంస్థలు కేసులు పెట్టినప్పుడు.. కేంద్ర దర్యాప్తు సంస్థలకు దొరకకుండా జగన్ స్థాపించిన కంపెనీల వ్యవహారాలను.. లోగోట్టును బయటపడకుండా చూశారు విజయసాయిరెడ్డి.2019 ఎన్నికల్లో జగన్ గెలవడంలో షర్మిల ఎంతైతే పాత్ర పోషించారు.. అంతకుమించిన స్థాయి పాత్రను విజయసాయిరెడ్డి పోషించారు. నాడు రాజ్యసభ సభ్యుడిగా విజయ సాయి రెడ్డి ఉండేవారు. ఎప్పుడైతే సజ్జల రామకృష్ణారెడ్డి జగన్ కోటరీలో చేరిపోయారో అప్పుడే పరిస్థితి మారిపోయింది. విజయసాయి రెడ్డి ప్రభ మసకబారడం ప్రారంభమైంది. ఈ నేపథ్యంలోనే విజయసాయిరెడ్డి సజ్జల రామకృష్ణారెడ్డి చేతిలో భౌతిక దాడికి గురయ్యారు. ఆ సమయంలో జగన్ పక్కనే ఉన్నప్పటికీ కనీసం మాట కూడా మాట్లాడలేదు. దీనికి తోడు అన్ని బాధ్యతల నుంచి విజయసాయిరెడ్డిని తప్పించారు. దీంతో తట్టుకోలేక విజయసాయిరెడ్డి బయటికి వచ్చేసారు. పార్టీ ద్వారా సంక్రమించిన రాజ్యసభ సభ్యత్వాన్ని కూడా వదులుకున్నారు.పార్టీ నుంచి బయటికి వచ్చిన తర్వాత విజయసాయిరెడ్డి అసలు విషయాలను బయటపెడుతున్నారు.. మద్యం కుంభకోణం.. ఇతర అక్రమాలను ఆయన మీడియా ముందు ఉంచుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా విజయసాయిరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. నాడు పార్టీలో తాను ఎదుర్కొన్న ఇబ్బందులను.. అవమానాలను ఆయన బయటపెట్టారు. 2022లో వైసీపీ ప్లీనరీలో అందరి ముందు విజయసాయి రెడ్డి పై సజ్జల రామకృష్ణారెడ్డి భౌతిక దాడి చేశారు. నాడు జగన్ ప్రత్యేక పాత్రకే పరిమితమయ్యారని విజయసాయిరెడ్డి ఆరోపించారు. అన్ని బాధ్యతల నుంచి విజయసాయిరెడ్డిని జగన్ తప్పించారు. అంతేకాదు నాటి సజ్జల కేవలం ఎమ్మెల్యేలు ఎంపీలకు మాత్రమే కాకుండా మంత్రులకు కూడా జగన్ అపాయింట్మెంట్ లభించకుండా చేశారట. అందువల్లే వైసీపీ ఓడిపోయిందట. ఇప్పుడు టిడిపి కూటమితో సజ్జల రాజీ పడ్డారట. అందువల్లే నమోదైన కేసులలో ఆయన పేరు మీద చార్జిషీట్ ఏర్పాటు చేయలేదట. అంతేకాదు సజ్జల వల్ల జగన్ తన కుటుంబానికి దూరమయ్యారట. ఒకవేళ 2029 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి ఓటమి ఎదురైతే అది ముమ్మాటికి సజ్జల వల్లేనని విజయసాయి రెడ్డి ఆరోపించారు. మొత్తానికి విజయసాయిరెడ్డి మరోసారి వైసీపీలో ఉన్న అసలు వ్యవహారాలను బయట పెట్టడంతో.. ఇప్పుడు ఆ పార్టీ నేతలకు మాట్లాడే అవకాశం లేకుండా పోతుంది. సరిగా స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు వైసీపీలో జరుగుతున్న వ్యవహారాలను విజయసాయిరెడ్డి బయట పెట్టడంతో.. ఆ పార్టీకి ఉక్కపోత ఎదురవుతోంది.

25 ఇండస్ట్రియల్ పార్క్ లకు లైన్ క్లియర్

అనంతపురం ఆగస్టు 31, కేంద్రం భవ్య పథకం కింద దేశవ్యాప్తంగా పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేయాలని సంకల్పించింది. ఇందులో భాగంగా తొలి దశలో దేశవ్యాప్తంగా 20 పార్కుల అభివృద్ధికి దరఖాస్తులు ఆహ్వానించగా ఏపీఐఐసీ ఆరింటికి ప్రతిపాదనలు పలికింది. అయితే రెండు పార్కులకు మాత్రమే కేంద్రం ఆమోదం తెలిపే అవకాశం ఉంది. దాంతో రెండో దశలో 16 చోట్ల పార్కుల అభివృద్ధికి వీలుగా ఏపీఐఐసీ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ 22తో పాటు మరో మూడు పార్కులను కూడా అభివృద్ధి చేయాలని భావిస్తోంది. దాని కోసమే ఇప్పుడు 25 పార్కులకు 20 ఎకరాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం సేకరించింది.కూటమి ప్రభుత్వం పాలనలో ఆంధ్రప్రదేశ్‌కు కొత్త కళ సంతరించుకుంటోంది. కేంద్ర ప్రభుత్వ పథకాలైనా, కేంద్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలైనా.. అభివృద్ధి చర్యలైనా ఆంధ్రప్రదేశ్ వరకూ వస్తున్నాయి. ఏపీలోని అధికారిక కూటమి ప్రభుత్వంలో బీజేపీ కూడా భాగస్వామ్యం కావడంతో దేశ వ్యాప్తంగా భవ్య పథకం కింద అభివృద్ధి చేస్తున్న పారిశ్రామిక పార్కుల్లో ఏపీకి కూడా అవకాశం కల్పించారు.రాష్ట్రంలో 25 భారీ పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేయాలని ఏపీఐఐసీ సంకల్పించింది. మౌలిక సదుపాయాల కల్పనకు వివిధ పథకాల కింద కేంద్ర నిధులను వినియోగించుకోవాలని భావిస్తోంది. భవ్య కింద 22 పార్కులను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఈ 22తో పాటు రాష్ట్రంలో ఏర్పాటయ్యే భారీ ప్రాజెక్టులకు అనుసంధానంగా శ్రీకాకుళం, శ్రీసత్యసాయి, అనకాపల్లి జిల్లాల్లో కొత్తగా పారిశ్రామిక పార్కులు అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. దీని కోసం ఇప్పటికే 12 వేల ఎకరాలు సేకరించింది. కొత్తగా జాబితాలో చేరిన మూడు పార్కుల కోసం మరో 8 వేల ఎకరాల సేకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది.భవ్య పథకం కింద రూ. 33,600 కోట్లతో దేశ వ్యాప్తంగా వంద పార్కులు అభివృద్ధి చేయాలన్నది కేంద్రం ప్రతిపాదన. ఇందులో మొదటగా 20 పార్కుల అభివృద్ధికి దరఖాస్తులు ఆహ్వానించగా.. రాష్ట్రం నుంచి ఆరింటికి ఏపీఐఐసీ ప్రతిపాదనలు పంపింది. అందులో కేవలం రెండింటికి మాత్రం కేంద్రం ఆమోదం తెలిపే అవకాశం ఉంది. రెండో దశలో 80 పార్కుల కోసం కేంద్రం దరఖాస్తులు ఆహ్వానించగా.. ఈ సారి 16 చోట్ల పార్కుల అభివృద్ధికి వీలుగా ఏపీఐఐసీ ప్రతిపాదనలు సిద్ధం చేసింది.ప్రస్తుతానికి పారిశ్రామిక పార్కులో మౌలిక సదుపాయాల కోసం ఎకరాకు రూ. కోటి చొప్పున కేంద్రం గ్రాంటుగా ఇస్తుంది. ఈ పథకం కింద పార్కుల అభివృద్ధికి 90 శాతం భూములు సేకరించాలన్న నిబంధన ఉండటంతో ఇప్పటికే ఏపీఐఐసీ 22 పార్కులకు 12 వేల ఎకరాలను సేకరించింది. ఈ 22తో పాటు మరో మూడు పార్కుల అభివృద్ధికి కూడా ఏపీఐఐసీ ప్రతిపాదనలు రూపొందించడం విశేషం. శ్రీకాకుళం జిల్లా మూలపేట, శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి, అనకాపల్లి జిల్లాలో ఏర్పాటు చేయనున్న మూడు పార్క్‌ల ద్వారా మరో 8 వేల ఎకరాలను పారిశ్రామిక అవసరాల కోసం అందుబాటులోకి తేవాలని ఏపీఐఐసీ భావిస్తోంది.

జొన్నగిరిలో వజ్రాల వేట

కర్నూలు ఆగస్టు 31, కర్నూలు జిల్లాలోని జొన్నగిరి ప్రాంతం వజ్రాల వేటకు ప్రసిద్ధి. వర్షాకాలం వచ్చిందంటే చాలు.. ఇక్కడి ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన వారు వజ్రాల కోసం పొలాలు, పరిసర ప్రాంతాల్లో వెతుకులాట ప్రారంభిస్తారు. ముఖ్యంగా భారీ వర్షాలు కురిసిన తర్వాత నేలపైకి కొట్టుకొచ్చే రాళ్లు, ఖనిజాల్లో వజ్రాలు దొరికే అవకాశం ఉందన్న నమ్మకంతో చాలామంది ఈ వేటకు వస్తుంటారు.జొన్నగిరి ప్రాంతంలో వర్షం కురిసిన తర్వాత పొలాల్లోని మట్టి కొట్టుకుపోయి, భూమి లోపలి పొరల్లో ఉన్న రాళ్లు బయటపడతాయి. దీంతో వజ్రాల కోసం వెతికేవారికి అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని స్థానికులు చెబుతుంటారు. వర్షం తగ్గిన వెంటనే కొందరు స్థానికులు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు పొలాల్లోకి వెళ్లి నేలను జల్లెడ పడతారు. మెరుస్తున్న రాళ్లు కనిపిస్తే వాటిని సేకరించి పరీక్షించుకుంటారు. జొన్నగిరి ప్రాంతంలో గతంలో వజ్రాలు లభించాయన్న వార్తలు తరచూ వెలువడ్డాయి. కొందరికి విలువైన రాళ్లు దొరికాయని ప్రచారం జరగడంతో వర్షాకాలంలో వజ్రాల వేటపై ఆసక్తి మరింత పెరుగుతోంది. అయితే ప్రతి మెరిసే రాయి వజ్రం కాదని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా కనిపించే కొన్ని ఖనిజాలు కూడా వజ్రాల మాదిరిగా మెరుస్తుంటాయి. నిజంగా వజ్రమా కాదా అనేది నిపుణుల పరీక్షల ద్వారానే నిర్ధారించాల్సి ఉంటుంది.వజ్రం దొరికితే ఒక్కసారిగా తమ జీవితాలు మారిపోతాయన్న ఆశతో కొందరు వర్షం పడిన ప్రతిసారీ పొలాల్లోకి వెళ్తుంటారు. గంటల తరబడి నేలను పరిశీలిస్తూ రాళ్లను ఏరుకుంటారు. వర్షాకాలంలో జొన్నగిరి ప్రాంతంలో కనిపించే ఈ దృశ్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. అయితే వజ్రాల వేటకు వెళ్లేవారు స్థానిక నిబంధనలు, భూమి యజమానుల అనుమతులు, భద్రతా అంశాలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. వర్షం పడితే జొన్నగిరిలో మొదలయ్యే ఈ వజ్రాల వేట.. అదృష్టాన్ని పరీక్షించుకునే ప్రయత్నంగా మారుతోంది.

స్పోర్ట్స్ స్కాన్


ఎందుకీ డ్రామాలు.. పాక్ ప్లేయర్‌పై స్టువర్ట్ బ్రాడ్ ఫైర్



లార్డ్స్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టెస్టులో పాకిస్థాన్ ఘోరంగా ఓడింది. దీంతో డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో పాకిస్థాన్ చివరి స్థానంలో నిలిచింది. ఈ టెస్టులో గెలిచిన ఇంగ్లండ్, ఓడిన పాక్ రెండూ కూడా ఫైనల్స్‌కు చేరే అవకాశం లేదు. అయితే , రెండో టెస్టు సందర్భంగా ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ స్టువర్ట్ బ్రాడ్ చేసిన వ్యాఖ్యలు మాత్రం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. స్టువర్డ్ ఏమన్నాడు, అసలు ఏం జరిగిందో ఇప్పుడు తెలుసుకుందాం...లార్డ్స్ టెస్టులో ఇంగ్లండ్ 389 పరుగుల భారీ టార్గెట్‌ను పాకిస్థాన్ ముందు ఉంచింది. కానీ, పాక్ మాత్రం పోరాటం చేయకుండా 194 పరుగులకే ఆలౌటైంది. ఇక పాక్ జట్టు స్టార్ బ్యాటర్ ఇమామ్ ఉల్ హక్ గాయం కారణంగా బ్యాటింగ్‌కు దిగలేదు. అయితే గాయం ఉన్నప్పటికీ అతడు వార్మప్ చేస్తున్న దృశ్యాలు కెమెరాల్లో కనిపించాయి. ఈ వీడియోపైనే స్టువర్ట్ స్పందిస్తూ.. ఇమామ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశాడు.'ఇమామ్ ఉల్ హక్ వార్మప్ అంతా డ్రామానే. కెమెరాల ముందు షో చేసేందుకే అతను ఇలా చేస్తున్నాడు. మీడియా, తన సహచరుల నుంచి అటెన్షన్ కోసం వార్మప్ చేస్తూ గాయం వల్ల బాధపడుతున్నట్లు నటించాడు. ఈ వార్మప్ అనేది ఎవరూ చూడకుండా గదిలో చేస్తే ఫర్వాలేదు. కానీ షార్ట్స్ వేసుకొని, కాళ్లకు టేప్‌తో మైదానంలోకి వచ్చి ప్రాక్టీస్ చేయాల్సిన అవసరం ఏం ఉంది?. నిజంగా గాయమైతే ఇక్కడ ఎవరూ అడ్డు చెప్పరు కదా?. నాకైతే అతను ప్రవర్తించిన తీరు ఏమాత్రం నచ్చలేదు' అంటూ బ్రాడ్ ఘాటుగా విమర్శించాడు.స్టువర్ట్ బ్రాడ్ మాత్రమే కాదు.. పాకిస్థాన్ మాజీ ఆటగాడు మహ్మద్ వసీమ్ కూడా దాదాపు ఇలాంటి వ్యాఖ్యలు చేశాడు. బ్యాటింగ్ చేయకుండా తప్పించుకొనేందుకు ఇమామ్ తన గాయాన్ని కాస్త అతిగా ప్రదర్శించినట్లు అనిపించిందని అభిప్రాయ పడ్డాడు. ఇలా తమ జట్టు ఓడిపోయే పరిస్థితుల్లో ఉన్న ప్రతిసారీ పాకిస్థాన్ ఆటగాళ్లు గాయం డ్రామాలు ఆడుతుంటారని క్రీడా నిపుణులు సైతం ఎద్దేవా చేస్తున్నారు.

తొలి రౌండ్‌లోనే ఓడిన మాజీ చాంపియన్.. యూఎస్ ఓపెన్‌లో ఏడ్చిన జోకోవిచ్

న్యూయార్క్: టెన్నిస్ లెజెండ్ నోవాక్ జోకోవిచ్ ఏడ్చేశాడు. యూఎస్ ఓపెన్ తొలి రౌండ్‌లోనే ఓడిన అతను.. చివరి సెట్‌లో కన్నీళ్లు పెట్టుకున్నాడు. ఓడిపోతున్నానన్న భావోద్వేగాన్ని అతను ఆపుకోలేకపోయాడు. సెర్బియా స్టార్ జోకోవిచ్ 7-6 (5), 5-7, 4-6, 6-2, 6-1 స్కోరుతో అర్జెంటీనా ప్లేయర్ మారియానో నవోని చేతిలో ఓటమి పాలయ్యాడు. 24 గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు గెలిచిన జోకోవిచ్ 39 ఏళ్ల వయసులో గట్టి పోటీ ఇచ్చాడు. చివర వరకు ఫస్ట్ రౌండ్‌ను గట్టెక్కేందుకు ప్రయత్నించాడు. కానీ అతను ప్రయత్నం సఫలం కాలేదు. ఓ దశలో అతను తన టవల్‌లో కక్కేశాడు. నాలుగవ సీడ్ జోకోవిచ్.. తొలి సారి యూఎస్ ఓపెన్‌లో ఫస్ట్ రౌండ్‌లోనే నిష్క్రమించాడు.2006 తర్వాత గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో అతను తొలి రౌండ్‌లో ఓడిపోవడం ఇదే మొదటిసారి. మ్యాచ్ ఓడిన తర్వాత మాట్లాడుతూ ఆ ఫీలింగ్‌ను తట్టుకోలేకపోయినట్లు చెప్పాడు. వాస్తవానికి ఈ సారి యూఎస్ ఓపెన్‌లో టైటిల్ గెలిచేందుకు జోకోవిచ్‌కు మంచి అవకాశం ఉండే. వరల్డ్ నెంబర్ వన్ జాన్నిక్ సిన్నర్ గాయం వల్ల ఆడడం లేదు. ఇక డిఫెండింగ్ చాంపియన్ కార్లోస్ అల్కరాజ్ చాలా గ్యాప్ తర్వాత మళ్లీ గ్రౌండ్‌లోకి దిగాడు.జోకోవిచ్, నవోని మ్యాచ్ సుమారు 4 గంటల 36 నిమిషాల పాటు సాగింది. జోకోవిచ్ కెరీర్‌లో ఇదే అత్యధిక సమయం తీసుకున్న తొలి రౌండ్ మ్యాచ్ కావడం



గమనార్హం. తీవ్రంగా పోరాడిన జోకోవిచ్ తన మెడికల్ డాక్టర్ తెచ్చిన పిల్స్ వేసుకున్నాడు. నాలుగవ, అయిదో సెట్స్ మధ్య అతను మెడికల్ టైమౌట్ కూడా తీసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో జోకోవిచ్ సుమారు 70 అనవసర తప్పిదాలు చేశాడు.

శ్రేయస్‌కు బ్యాకప్‌గా తిలక్ వర్మ?.. గంభీర్, అగార్కర్ ప్లాన్ అదేనా?

2027 వన్డే ప్రపంచకప్‌పై టీమిండియా ఇప్పటి నుంచే దృష్టి సారించింది. 2023 ప్రపంచకప్ ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఎదురైన పరాజయానికి ప్రతీకారం తీర్చుకోవాలని భారత జట్టు పట్టుదలగా ఉంది. ఈ నేపథ్యంలో జట్టు కూర్పుపై ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మిడిలార్డర్‌లో సరైన బ్యాకప్ లేకపోవడం టీమ్ మేనేజ్‌మెంట్‌ను ఆందోళనకు గురిచేస్తోందని సమాచారం. స్టార్ ఆల్‌రౌండర్లు హార్దిక్ పాండ్య, నితీశ్ కుమార్ రెడ్డి తరచూ గాయాల బారిన పడుతుండటంతో.. అదనపు బౌలింగ్ ఆప్షన్ ఉన్న ఆటగాడి కోసం అన్వేషణ మొదలైంది.మిడిలార్డర్‌లో శ్రేయస్ అయ్యర్‌కు ప్రత్యామ్నాయంగా తిలక్ వర్మను టీమ్ మేనేజ్‌మెంట్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఒత్తిడిలోనూ రాణించే సామర్థ్యంతో పాటు బంతితోనూ కొన్ని ఓవర్లు వేయగలగడం తిలక్‌కు కలిసొచ్చే అంశంగా భావిస్తున్నారు. వన్డేల్లో తిలక్ జట్టులోకి వస్తే ప్రధాన బౌలర్లపై భారం కొంత తగ్గుతుందని, అదే సమయంలో జట్టు బ్యాటింగ్-బౌలింగ్ సమతూకం మెరుగవుతుందని గంభీర్, గిల్ భావిస్తున్నట్లు సమాచారం.2027 ప్రపంచకప్ దక్షిణాఫ్రికాలో జరగనుండటంతో అక్కడి పిచ్‌లు, పేస్, బౌన్స్‌ను ఎదుర్కొనే ఆటగాళ్లను ఇప్పటి నుంచే సిద్ధం చేయాలని టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తోంది. ఇక భారత జట్టులో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఫిట్‌నెస్‌పైనా ప్రశ్నలు ఉన్నాయి. ప్రపంచకప్ సమయానికి కేఎల్ రాహుల్ వయసు కూడా 35 ఏళ్లు దాటనుంది. రవీంద్ర జడేజా స్థానంపైనా ఇప్పుడే స్పష్టత లేదని తెలుస్తోంది. ఫిట్‌నెస్ సమస్యల కారణంగా జట్టు ఫీల్డింగ్ ప్రమాణాలు కూడా ప్రభావితం అవుతాయి. కాబట్టి యువ ప్లేయర్లను బ్యాకప్‌గా సిద్ధం చేయాలని మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్లు సమాచారం.ప్రపంచకప్ సన్నాహకాలకు అసలు ఊపొచ్చేది అక్టోబర్‌లో జరిగే న్యూజిలాండ్ పర్యటనతో అని సమాచారం. భారత్ అక్కడ ఐదు వన్డేల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌లో కొత్త కాంబినేషన్లను పరీక్షించడంతో పాటు యువ ఆటగాళ్లకు అవకాశాలు ఇచ్చే అవకాశం ఉంది. సెప్టెంబర్ 27 నుంచి వెస్టిండీస్‌తో భారత్ మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. అయితే ఆసియా క్రీడల్లో పాల్గొనేందుకు జపాన్‌కు పూర్తి స్థాయి టీ20 జట్టు వెళ్లే అవకాశం ఉండటంతో.. పలువురు సీనియర్ ఆటగాళ్లు వెస్టిండీస్ సిరీస్‌కు దూరంగా ఉండొచ్చని తెలుస్తోంది.



ఐదేళ్ల తర్వాత టీమిండియాలోకి కీలక ప్లేయర్!



ఇటీవలే శ్రీలంకపై 1-0తేడాతో భారత్ టెస్టు సిరీస్ గెలిచింది. లంక పర్యటనను ముగించుకున్న టీమిండియా.. తదుపరి స్వదేశంలో అఫ్గానిస్థాన్‌తో జరిగే మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు కోసం సిద్ధమవుతోంది. సెప్టెంబర్ 13,15,17 తేదీల్లో ఈ మూడు మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ సిరీస్‌కు ఓ ప్రత్యేకత ఉంది. భారత్‌లో టీమిండియాకు అఫ్గానిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనుంది. అఫ్గాన్‌లో నెలకున్న పరిస్థితుల దృష్ట్యా అక్కడ అంతర్జాతీయ మ్యాచ్‌లు నిర్వహించే పరిస్థితి లేకపోవడమే ఈ నిర్ణయానికి ప్రధాన కారణం.అఫ్గానిస్థాన్‌తో జరగనున్నఈ టీ20 సిరీస్‌కు భారత జట్టులోకి ఊహించని ప్లేయర్ ఎంట్రీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఓ జాతీయ మీడియా రిపోర్టర్ తెలిపిన వివరాల ప్రకారం.. కృనాల్ పాండ్యాను ఎంపిక చేయనున్నట్లు తెలుస్తోంది. స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ స్థానంలో సెలక్టర్లు కృనాల్‌ను తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. ఇంగ్లండ్, ఐర్లాండ్ పర్యటనల్లో అక్షర్ పటేల్ ప్రదర్శన పట్ల సెలక్టర్లు అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. అతడి స్థానంలో కొత్త లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ కోసం వెతుకుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే సెలక్టర్ల చూపు కృనాల్ పాండ్యాపై పడినట్లు సదరు రిపోర్టర్ వెల్లడించారు.2018లో కృనాల్ పాండ్యా అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టాడు. 2021లో టీమిండియా తరఫున తన చివరి మ్యాచ్ ఆడాడు. ఇప్పటి వరకు ఐదు వన్డేలు, 19 టీ20 మ్యాచ్‌లు ఆడిన కృనాల్.. 130, 124 పరుగులు చేశాడు. అదే విధంగా.. వన్డేల్లో రెండు, టీ20లలో 15 వికెట్లు తీశాడు. 35 ఏళ్ల కృనాల్ పాండ్యా ఐపీఎల్ 2025,2026 సీజన్లలో ఆర్సీబీ తరఫున అద్భుత ప్రదర్శన కనబరిచాడు.

యూఎస్ ఓపెన్: తొలి రౌండ్‌లోనే వీనస్ విలియమ్స్‌కు షాక్



అమెరికా టెన్నిస్ దిగ్గజం వీనస్ విలియమ్స్‌కు యూఎస్ ఓపెన్‌లో మరోసారి నిరాశే ఎదురైంది. మహిళల సింగిల్స్ విభాగంలో 46 ఏళ్ల వీనస్‌ను అమెరికాకు చెందిన మరో ప్లేయర్ సోఫియా కెనిన్ తొలి రౌండ్‌లోనే ఓడించింది. ఆర్థర్ యాష్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో కెనిన్ 6-2, 7-6(8/6)తో వీనస్‌పై విజయం సాధించింది. యూఎస్ ఓపెన్ ప్రధాన డ్రాలో వీనస్‌కు ఇది 26వ మ్యాచ్. అలాగే గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో ఆమెకు ఇది 96వ మెయిన్ డ్రా మ్యాచ్. ఓపెన్ ఎరాలో అత్యధిక గ్రాండ్‌స్లామ్ మెయిన్ డ్రా ప్రదర్శనలు చేసిన క్రీడాకారిణిగా ఆమె రికార్డు కొనసాగుతోంది.మ్యాచ్ మొదటి నుంచే వీనస్‌కు కష్టాలు ఎదురయ్యాయి. ఆమె తొలి సర్వీస్ గేమ్‌ను కెనిన్ బ్రేక్ చేసింది. తర్వాతి సర్వీస్ గేమ్‌లోనూ బ్రేక్ సాధించి 3-0 ఆధిక్యంలోకి వెళ్లింది. వీనస్ అనవసర తప్పిదాలు, డబుల్ ఫాల్ట్‌లతో ఇబ్బంది పడగా.. కెనిన్ తన తొలి, రెండో సర్వ్‌లతో మెరుగ్గా రాణించింది. దీంతో తొలి సెట్‌ను 6-2తో సొంతం చేసుకుంది. రెండో సెట్‌లో వీనస్ పోరాటం చేసినప్పటికీ కెనిన్ ఆధిపత్యాన్ని కొనసాగించింది. చివరకు టై బ్రేక్‌లో సెట్‌ను ముగించి మ్యాచ్‌ను తన ఖాతాలో వేసుకుంది.కెనిన్, వీనస్ ఇద్దరూ ఈ ఏడాది ఆశించిన స్థాయిలో రాణించలేదు. 2020 ఆస్ట్రేలియన్ ఓపెన్ విజేత, అదే ఏడాది ఫ్రెంచ్ ఓపెన్ రన్నరప్ అయిన కెనిన్.. 2026లో తొలి 26 మ్యాచ్‌ల్లో కేవలం ఆరు విజయాలే సాధించింది. యూఎస్ ఓపెన్ తొలి రౌండ్ విజయంతో ఆమె ఆ సంఖ్యను మెరుగుపరుచుకుంది. మరోవైపు వీనస్ విలియమ్స్‌కు పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. ఈ ఓటమితో ఆమె వరుసగా 15 సింగిల్స్ మ్యాచ్‌ల్లో పరాజయం చవిచూసింది. 2026లో ఆడిన మొత్తం 12 సింగిల్స్ మ్యాచ్‌ల్లోనూ ఆమెకు విజయం దక్కలేదు. ఇదిలా ఉంటే, తొలి రౌండ్‌లో విజయం సాధించిన కెనిన్.. రెండో రౌండ్‌కు అర్హత సాధించింది. అక్కడ మూడో సీడ్ జెస్సికా పెగులాతో తలపడనుంది.

వైభవ్ సూర్యవంశీ సంచలన ప్రదర్శన.. 57 ఏళ్ల రికార్డు బద్దలు

భారత యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ మరో అరుదైన ఘనత సాధించాడు. కేవలం 15 ఏళ్ల 157 రోజుల వయసులోనే దులీప్ ట్రోఫీ చరిత్రలో అత్యంత పిన్న వయసులో అర్ధ శతకం చేసిన బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు. దీంతో 57 ఏళ్లుగా చెక్కుచెదరకుండా ఉన్న రికార్డును బద్దలు కొట్టాడు. ప్రస్తుతం జరుగుతున్న దులీప్ ట్రోఫీ సెమీఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ సెంట్రల్ జోన్‌తో ఈస్ట్ జోన్ తలపడుతోంది. ఈ మ్యాచ్‌లో సోమవారం బ్యాటింగ్‌కు దిగిన వైభవ్ తనదైన దూకుడుతో విరుచుకుపడ్డాడు. కేవలం 42 బంతుల్లోనే అర్ధ శతకం పూర్తి చేశాడు. అయితే సెంచరీకి చేరువైన వైభవ్(92).. మరో 8 పరుగుల దూరంలోనే పెవిలియన్‌కు చేరాడు.దులీప్ ట్రోఫీలో అతి చిన్న వయసులో అర్ధ శతకం సాధించిన రికార్డు ఇంతకాలం లక్ష్మణ్ సింగ్ పేరిట ఉంది. 1969లో అతడు 16 ఏళ్ల 23 రోజుల వయసులో దులీప్ ట్రోఫీలో తొలి అర్ధ శతకం సాధించాడు. తాజాగా వైభవ్ ఆ రికార్డును అధిగమించాడు. అతడి తర్వాతి స్థానంలో పీయూష్ చావ్లా ఉన్నాడు. 2025లో 16 ఏళ్ల 307 రోజుల వయసులో చావ్లా దులీప్ ట్రోఫీలో హాఫ్ సెంచరీ చేశాడు.ఇక మ్యాచ్ విషయానికొస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన సెంట్రల్ జోన్ జట్టు 266 పరుగులకు ఆలౌటైంది. రింకు సింగ్(60) హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఈస్ట్ జోన్ జట్టు 35 ఓవర్లకు 2 వికెట్లు కోల్పోయి 189 పరుగులు చేసింది. కుమార కుషాగ్రా(0) విఫలమయ్యాడు. వైభవ్ సూర్యవంశీ(92) త్రుటిలో సెంచరీ మిస్ చేసుకున్నాడు. ఈ వార్త రాసే సమయానికి క్రీజులో అభిమన్యు ఈశ్వరన్(62×), సుదీప్ కుమార్(17×) ఉన్నారు. సెంట్రల్ జోన్ కంటే ఈస్ట్ జోన్ ఇంకా 77 పరుగుల వెనుకంజలో ఉంది.



సినిమా

ఇరుముడికి ఫ్యామిలీ ఆడియెన్స్ బ్రహ్మరథం



కలెక్షన్లలో వందకోట్ల క్లబ్బుకు చేరిన మూవీ మాస్ మహారాజా రవితేజ హీరోగా, దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కించిన తాజా చిత్రం 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. విడుదలైన తొలి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈ సినిమా కలెక్షన్ల పరంగా సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం కేవలం నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ మార్క్‌ను అందుకుంది. రవితేజ కెరీర్‌లో అత్యంత వేగంగా రూ.100 కోట్ల గ్రాస్ క్లబ్‌లో చేరిన చిత్రంగా 'ఇరుముడి' నిలిచింది. చాలా కాలంగా ఒక భారీ కమర్షియల్ హిట్ కోసం ఎదురుచూస్తున్న రవితేజకు ఈ చిత్రం కెరీర్‌లోనే ప్రత్యేకమైన విజయాన్ని అందించిందని అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు.సాధారణంగా వీకెండ్ ముగిసిన తర్వాత వచ్చే మొదటి సోమవారం చాలా సినిమాల బుకింగ్స్, ఆక్యుపెన్సీలు తగ్గడం సహజం. కానీ 'ఇరుముడి' విషయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపించింది. విడుదలైన నాలుగో రోజు కూడా సినిమా బుకింగ్స్ బలంగా కొనసాగడంతో ట్రేడ్ వర్గాలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి. మొదటి రోజు స్థాయికి దగ్గరగా బుకింగ్స్ నమోదవడం 'ఇరుముడి'పై ప్రేక్షకుల్లో ఉన్న క్రేజ్‌ను తెలియజేస్తోంది. రీజినల్ సినిమాల్లో ఫస్ట్ మండే బుకింగ్స్ పరంగా కూడా ఈ చిత్రం కొత్త రికార్డులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. 'ఇరుముడి' హవా టికెట్ సేల్స్‌లోనూ స్పష్టంగా కనిపిస్తోంది. ప్రముఖ టికెట్ బుకింగ్ ప్లాట్‌ఫామ్స్‌లో కేవలం నాలుగు రోజుల్లోనే 38 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు సమాచారం. భారీ స్థాయిలో ప్రేక్షకులు థియేటర్లకు తరలిరావడంతో అనేక ప్రాంతాల్లో షోలు హౌస్‌ఫుల్ అవుతున్నాయి.ఏపీ, తెలంగాణలోని పలు ప్రధాన కేంద్రాల్లో ఇప్పటికే హౌస్‌ఫుల్ బోర్డులు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి సినిమాకు మంచి స్పందన రావడం చిత్రానికి పెద్ద ప్లస్‌గా మారిందని విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తానికి నాలుగు రోజుల్లో రూ.100 కోట్ల గ్రాస్ మైలురాయిని చేరుకున్న 'ఇరుముడి' ఇప్పుడే తన రికార్డుల వేటను ప్రారంభించినట్లు కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో ఈ సినిమా ఇంకెన్ని అరుదైన రికార్డులు తన ఖాతాలో వేసుకుంటుందో చూడాలి.


దేశ విభజన నేపథ్యంలో బట్వారా 1947



పేలవ ప్రదర్శనతో ఆకట్టులోకపోయిన చిత్రం , సన్నీ డియోల్ హీరోగా దేశ విభజన గాథ నేపథ్యంలో ఆమిర్ ఖాన్ నిర్మించిన 'బట్వారా 1947' చిత్రం ఆగస్ట్ 14న విడుదలైంది. ఈ సినిమా బాక్సాఫీస్ బరిలో చాలా పేలవమైన ప్రభావాన్ని చూపించింది. దీనికి ముందు ఇదే తరహాలో వచ్చిన 'మై వాపస్ ఆవుంగా' దీనికంటే బెటర్ గా పెర్ఫార్మ్ చేసిందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. 'బట్వారా' చిత్రంతో ఆమిర్ ఖాన్‌కు దాదాపు 90 కోట్ల నష్టం వచ్చిందని అంచనా వేస్తున్నారు. అయితే ఇప్పుడీ సినిమా ఓటీటీ డీల్ సందిగ్ధంలో పడింది. నిజానికి సినిమా రిలీజ్ కు ముందు ఓ ప్రముఖ ఓటీటీ సంస్థ రూ. 125 కోట్లను ఆఫర్ చేసిందట. కానీ అప్పుడు అందుకు ఆమిర్ ఖాన్ అంగీకరించలేదని తెలిసింది. ఇప్పుడు సినిమా విడుదలై పరాజయం పాలు కావడంతో ఏ ఓటీటీ ప్లాట్ ఫామ్ కూడా దీని హక్కులపై ఆసక్తి చూపడం లేదట. 'బట్వారా' సినిమా విడుదలకు ముందే ఓటీటీ డీల్ కుదర్చుకోమని, ఆ కారణంగా ఆర్థికంగా ఉపయోగపడుతుందని ఆమిర్‌కు సన్నీడియోల్ చెప్పినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఆయన దానిని ఖండించారు. తమ మధ్య ఓటీటీ డీల్‌కు సంబంధించి ఎలాంటి చర్చ జరగలేదని ఆయన అన్నారు. 'బట్వారా' సినిమా విషయంలో తాను గర్వం పడుతుంటానని, బాక్సాఫీస్ ఫలితాలు సినిమా క్వాలిటీని ప్రతిఫలించవని ఆయన తెలిపారు. తన తండ్రి కెరీర్ లో హృషికేశ్ ముఖర్జీ తీసిన 'సత్యకామ్' ఉత్తమ చిత్రంగా తాను భావిస్తానని, కాని ఆ సినిమా బాక్సాఫీస్ దగ్గర భారీ పరాజయాన్ని చవిచూసిందని సన్నీ డియోల్ చెప్పారు. అయితే 'బట్వారా' నష్టాలు రాబోయే రోజుల్లో భర్తీ అవుతాయనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.



నటనను నీ నుంచి నేర్చుకోవాల్సిందే



'ఇరుముడి' చిత్రం ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ అందుకుంటోంది. ముఖ్యంగా సినిమాలోని కథ, భావోద్వేగ సన్నివేశాలు, నటీనటుల ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమాలో రవితేజ నటనతో పాటు ఆయన కుమార్తె పాత్రలో నటించిన బాలనటి బేబీ నక్షత్ర నటనకు విశేష ప్రశంసలు దక్కుతున్నాయి. తండ్రి-కూతుళ్ల మధ్య ఉండే అనుబంధాన్ని తెరపై ఎంతో భావోద్వేగంగా చూపించడంలో ఈ ఇద్దరి నటన కీలక పాత్ర పోషించిందని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. 'ఇరుముడి' సక్సెస్ మీట్ తర్వాత దర్శకుడు శివ నిర్వాణ బేబీ నక్షత్రకు ఒక ప్రత్యేకమైన సర్‌ప్రైజ్ ఇచ్చారు. జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ నటుడు ధనుష్‌తో నక్షత్రకు వీడియో కాల్ ఏర్పాటు చేశారు. సినిమాలో ఆమె నటనను చూసిన ధనుష్ చిన్నారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ వీడియో కాల్‌లో ధనుష్ మాట్లాడిన మాటలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నక్షత్ర నటనను ప్రశంసిస్తూ, ఎప్పుడైనా ఇద్దరం కలిసినప్పుడు 'నేను నీ దగ్గర నటన నేర్చుకోవాలి' అంటూ సరదాగా చెప్పారు.. ఒక స్టార్ హీరో, జాతీయ అవార్డు విజేత నుంచి ఇలాంటి ప్రశంసలు రావడంతో నక్షత్ర ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.ధనుష్‌తో జరిగిన ఈ ప్రత్యేక సంభాషణను బేబీ నక్షత్ర తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. దీంతో ఈ వీడియో నెటిజన్ల దృష్టిని ఆకర్షించి వైరల్‌గా మారింది. చిన్నారి నటనకు ధనుష్ లాంటి స్టార్ నుంచి ప్రశంసలు రావడంపై అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఇరుముడిలో నక్షత్ర నటన నిజంగానే అద్భుతం , ధనుష్ ప్రశంసలు ఆమెకు మరింత ప్రోత్సాహం ఇస్తాయి అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.





తెలుగులో విడుదలవుతున్న 'బెత్లెహెమ్ కుటుంబ యూనిట్'

మలయాళ సినీ పరిశ్రమలో సంచలన విజయాలను నమోదు చేస్తూ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న సరికొత్త ఫీల్-గుడ్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'బెత్లెహెమ్ కుటుంబ యూనిట్' ఇప్పుడు తెలుగు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. 'బెత్లెహెమ్ కుటుంబ యూనిట్' అనే పేరుతో రాబోతున్న ఈ సినిమాను టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఘనంగా విడుదల చేయబోతుంది.యువ కథానాయకుడు నివిన్ పౌలి హీరోగా, సెన్సేషనల్ నటి మమితా బైజు నాయికగా నటించిన ఈ చిత్రానికి గిరీష్ ఎ.డి. దర్శకత్వం వహించారు. కేరళలో ఓణం కానుకగా విడుదలైన ఈ సినిమా అంచనాలకు మించి భారీ వసూళ్లను రాబట్టడమే కాకుండా, ప్రేక్షకుల నుంచి ప్రశంసల వర్షాన్ని అందుకుంది. ముఖ్యంగా నివిన్ పౌలి నటన మరియు మమితా బైజుతో ఆయన ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ ప్రేక్షకులను ఎంతగానో కట్టుప డేసింది. ఇక 'ప్రేమలు' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు అత్యంత దగ్గరైన మమితా బైజు నటిస్తున్న మరో చిత్రం కావడంతో టాలీవుడ్‌లోనూ ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. భావనా స్టూడియోస్ నిర్మాణంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని ఫ్యూచర్ రన్-అప్ సహకారంతో మైత్రీ రిలీజ్ సంస్థ తెలుగు ప్రేక్షకులకు అందిస్తోంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెప్టెంబర్ 4న థియేటర్లలో విడుదల కానుంది. మలయాళంలో తిరుగులేని విజయం సాధించిన ఈ



చిత్రం తెలుగు ప్రేక్షకులను కూడా కచ్చితంగా అలరిస్తుందని చిత్రయూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.



Cinema Madness

Edited, Printed, Published and Owned by NASREEN KHAN , Printed at M/s DATTASAI GRAPHICS :1-1-651/8, Gandhi Nagar, Hyderabad-500 080
Published from H.No.1-7-137, Flat 402, Vijaysai Apartments, Zamistanpur, Musheerabad, Hyderabad- 20, (Telangana) Editor:Nasreen Khan, Ph : 040-27602786, Cell : 965243981 .R.N.I.No.TELTEL/2013/51844